Reg H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dt.

సంపుటి 9 : సంచిక 200
వేజీలు 4 : వెల 0-1-0
హైదరాబాద్ : సోమవారం
30-7-1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

102125

అడ్రసు మార్పు!

మా ఖాతాదారులకు మరియు అభిమానులకు తెలియచేయునదేమనగా మా బట్టల దుకాణము ఇది వరలో వున్న మెయిన్ రోడ్డు (బజారులోనే) మెసర్స్; జయప్రకాష్ మెడికల్ స్టోర్సు ప్రక్కకు మార్చనైనది.

పాల వెంకటనర్సయ్య, బట్టల వర్తకులు.
మెయిన్ రోడ్, వరంగల్

కాశ్మీరీయులను ఆకర్షించడంలో విఫలమైన పాక్ విషప్రచారం

వేజ్ బోర్డుల సిఫారసులపై ప్రభుత్వ నిర్ణయం

కార్మిక వర్గాలలో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నదని ప్రకటన

సికింద్రాబాద్, జూలై 29

హైదరాబాదు రాష్ట్ర ముద్దార్ సంఘ ఉపాధ్యక్షులు ఎన్. బి. గిరి శ్రీధాన కార్యదర్శి శ్రీ. సోమయాజులు 1953లో నిర్వర్తించిన వేజ్ బోర్డుల సిఫారసులపై ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం రాష్ట్ర పారిశ్రామిక కార్మికుల కందరికీ తీవ్ర మైన అశాభంగాన్ని కలిగిస్తున్నదని, ఇందువల్ల బేసిక్ రు. 26 లేక అంతకన్నా తక్కువ ఉన్న కార్మికులకే వేతనము మరియు కరువు భత్యము కలిపి బి-జి-రు-3-8 పెంచింపబడగలదని ఇందువల్ల చాలా కొద్ది మంది పనివారలకు స్వల్పలాభం కలుగగలదని నేడు తెలిపారు.

"రాష్ట్ర కార్మికమంత్రి పత్రికా సమావేశములో వేజ్ బోర్డుల నిజమైన ప్రభుత్వం ప్రచురిం చబోదని తెలిపారు. దీని ప్రచురించకుండుట ప్రభుత్వం తలచామనుటకే కాని అన్యథా కాదు. ప్రభుత్వం ఈ వేతన నిర్ణాయక బోర్డుల సిఫారసులన్నింటిని [illegible] ప్రచురించిన ప్రజలు [illegible] నష్టమా అవమానమా చేయకూడదు అవకాశమేర్పడ గలదు." అని ప్రకటించారు.

ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయంవల్ల దానిపై ప్రజలకు సుఖ్యంగా కార్మికులకుగల విశ్వాసం తగ్గిపోయినదని దీనివల్ల రాష్ట్రాన్యాప్తంగా పారిశ్రామిక అసంతృప్తి పెరుగగలదని నేను నూచించారు. ప్రభుత్వం అన్ని తరహాల కార్మికులకు వర్తించేట్టు నిర్ణయం తీసుకోవాలని త్రైపాక్షిక సమావేశాన్ని జరుపాలని ప్రభుత్వం ఈ విధంగా చేయనిచో అహింసాత్మకమయిన పోరాటాన్ని కార్మికులు ప్రారంభించగలరని తెలుపుతున్నారు.

.....

నిర్బంధ ప్రాథమిక విద్య

సంగారెడ్డి తాలూకా గ్రామాలలో

హైదరాబాద్, జూలై 28

మెదక్ జిల్లాలోని సంగారెడ్డి జాతీయ వికాస కేంద్రంలోని ఈ క్రింది గ్రామాలలో 1955 ఆగస్టు 11 నుంచి 1957 సం॥ హైదరాబాదు నిర్బంధ ప్రాథమికచట్టాన్ని అమలు పరచుటకు రాజప్రముఖు ఉత్తర్వును జారీచేశారు.

1- ఇస్నాపూరు, 2- చిట్కుల్, 3-లక్డారం, 4-ముత్తంగి, 5- రుద్రారం, 6- శాశిరెడ్డిపల్లి, 7- రామచంద్రాపూరు, 8- కలబ్గూరు, 9- పుల్కాపూరు, 10- మన్నేలి' 11-చిట్కుల్, 12- ఇస్మాయిల్ ఖాన్ పేట, 13- సుల్తాన్ పూరు, 14- కిష్టారెడ్డిపల్లి, 15- ఫనల్ వాడి, 16- గాడిపల్లి, 17- కంజర్లకలాన్, 18- కల్వకుంట, 19- భానూరు, 20- నందిగామ్.

1952 వ సం॥పు హైదరాబాదు నిర్బంధ ప్రాథమిక విద్యాచట్టాన్ని ఆదిలాబాదు జిల్లా నిర్మల్ తాలూకాలోని ఈ దిగువ గ్రామాలలో 1956 ఆగస్టు11వ తేదీనుంచి అమలుపరచడానికి రాజప్రముఖు ఉత్తర్వులిచ్చారు

దిలావర్ పూర్, సోన్, పద్దిపూల్, జామ్, నర్సాపూరు, పెరిమండల్, అక్కాపూర్, మహదాపూరు, పాకపట్ల, పెర్నల్, కడ్తల్, కుంబ్లాపూర్, సిరాగాపూర్, సాంగ్వి, లింగంపల్లి, చించోలిబుజుర్గ్, గోపాల్ పూర్, కల్వా, ఆలూర్, సారంగ్ పూర్.

సెకండరీ విద్యా విధానం

క్రొత్త పద్ధతిని ప్రవేశ పెట్టడానికి చర్యలు

న్యూఢిల్లీ, జూలై 29

"భారత దేశంలో సెకండరీ విద్య పునర్వ్యవస్థీకరణకు అనేక చర్యలు జరుగుతున్నా, యీనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎదుర్కొంటున్న సమస్యలు, అవరోధాలు అనేకం వున్నాయి- సిలబస్సులను తయారుచేసి, నిబేధికలను తయారుచేయడం మొదలైన చర్యలు తీసుకోబడినా అసలు సమస్యలు పరిష్కారం కాలేదు-" అని భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ శ్రీ. బి. నయీదీ అఖిల భారత సెకండరీ విద్యా పరిశీలన సంఘం తృతీయ సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సన్నిహిత సహకార సమన్వయాలను సాధించడానికి ప్రాంతీయ సంఘాను నెలకొల్పాలనే సూచనపై రాష్ట్రవిద్యాశాఖలను సంప్రదించాలనీ నిర్ణయం చేయబడింది.

హైస్కూళ్ళను హైయ్యర్ సెకండరీ స్కూళ్ళుగ కింద, వర్తమాన ఆర్థిక సంవత్సరంలో బహుళార్థ సాధక పాఠశాలలను నెలకొల్పే విషయంలోను యింతవరకూ సాధించబడిన అభ్యుదయం సమీక్షించబడింది- 1954 అక్టోబరునుంచి 1956 మార్చి 31వ తేదీలోగా 470 బహుళార్థ సాధక పాఠశాలలు మంజూరు చేయబడ్డాయి. ఈ కార్యక్రమం విజయవంతగా సాగించడానికి హైయ్యర్ సెకండరీ స్కూళ్లకు అవసరమైన అధ్యాపకులను తయారు చేయాలని, పరీక్షా విధానాలను సంస్కరించాలనీ నిర్ణయించి, ఆ విషయాలన్నీ పరిశీలించడానికి ఒక ప్రత్యేక సంఘాన్ని నెలకొల్పారు. పాఠశాలలలో ప్రయోజనకరమైన ప్రయోగాలుకొనసాగించడానికి ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని తలపెట్టబడింది.

శరత్కాలంలో నిర్వహించబడే అయిదు జాతీయ విద్యాసంస్థలు గాక, హైయ్యర్ సెకండరీ స్కూళ్లలో సాంఘిక విద్యాలోచనకు ఒక అఖిలభారత విద్యాగోష్ఠిని ఏర్పాటు చేయాలనికూడా వారు సూచించారు- 1955-57లో అమెరికా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న విద్యాకేంద్రానికి చెందిన పరిశోధక బృందంలో భారతీయ సభ్యుల నియామకాన్ని యీ సమావేశంలో ఖాయపరిచింది. ఈ సంఘం యొక్క నిబంధనలు, హైయ్యర్ సెకండరీ సకలార్థ సాధక పాఠశాలలకు అవసరమైన కేంద్ర ప్రభుత్వ ధన సహాయాన్ని గురించి పరిశీలన జరపాలని కోరబడింది- హైయ్యర్ సెకండరీ స్కూళ్ళలో పరీక్షలను నిర్వహించడానికి ఒక కేంద్రపరీక్షా సంస్థనుకూడా నెలకొల్పాలన్నారు-

---

రేడియం ఇన్ స్టిట్యూట్

మరియు కేన్సర్ ఆస్పత్రి సహాయార్థమై "యుద్ధానంతరం" అనే హిందీ డ్రామా నీటికళాశాలలో ఆగస్టు 7వ తేదీ 7 గంటలు సాయంత్రం నుండి ప్రదర్శింప బడుతుంది.

దేశక్లిష్టతనుండి ప్రజా దృష్టిని మరలించక శ్రీనగర్ పైపాకిస్తాన్ నాయకులకాకిగోల

గమనిక

సికింద్రాబాద్ మహాంకాళి జాతర సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపటి పత్రిక వెలువడదు.

గో. ప. మే.

పాకిస్తాన్-టర్కీ వాణిజ్య ఒప్పందం

ఇస్తాంబుల్, జూలై

పాకిస్తాన్ మరియు టర్కీదేశాల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం పూర్తి అయినది. ఈ ఒడంబడికను పాకిస్తాన్ వాణిజ్యఆర్థికమంత్రి అజ్మద్ అలీ నేడు ఇక్కడ ప్రస్తావించారు- పాక్ అధ్యక్షులు ఇస్కిందర్ మిర్జా వెంటగల అధికారబృందంలో ఇతను ఒకడు. టర్కీనుండి పాకిస్తాన్ ఉక్కు సామగ్రి, వస్త్రాలు, శస్త్రచికిత్సకు పనికివచ్చు సామగ్రి ఆటవస్తువులను తెప్పించుకొనగలదని తెలిపాడు అజ్మద్ అలీ.

బగ్దాద్ మరియు మధ్యప్రాచ్య రక్షణ ఒప్పందంలోగల రాజ్యాలు రవాణా మరియు భారవిమానయాన ఒప్పందాన్నొకటి చేసుకోవాలని ఇతను సూచించాడు- ——

కచ్ భూకంప బాధితులకు సహాయం

శ్రీ వినాయకరావు అధ్యక్షతన సహాయక కమిటీ స్థాపన

హైదరాబాద్, జూలై 28

కచ్ భూకంప బాధితులకు తోడ్పడుటకై వాణిజ్యపరిశ్రమలమంత్రి వినాయకరావు విద్యాలంకార్ అధ్యక్షతన ఒక రిలీఫ్ కమిటీ ఏర్పరచ బడినది.

ఆర్య ప్రతినిధి సభ అధ్యక్షులు పండిత్ నరేంద్రజీ ఈ విషయాన్ని వెల్లడిస్తూ, అంజార్ లోఇటీవల కలిగిన భూకంపంవల్ల అక్కడి ప్రజలు చాలనష్టపడినారని పూర్వం బిహార్ ప్రాంతాలలో జరిగిన భూకంపముల తర్వాత ఇదియే పెద్ద భూకంపమని, వందలమందిప్రజలు మరణించుటయే కాక ఎంతో ఆస్తినష్టంకలిగినదని తెలిపినారు. వీరు చేసిన ప్రకటనలో ఉదార హృదయులు వీరికి సహాయం చేయాలని విరాళాల ఇవ్వాలని కోరినారు. విరాళములు కమ్యూనర్ కచ్ రిలీఫ్ ఫండు కమిటీ ఆర్యసమాజ్ మందిర్ సుల్తాన్ బజారుకు పంపవలెను. ——

కార్మికుల వేతనాల హెచ్చింపు

ప్రభుత్వ నిర్ణయంపై టి. అంజయ్య విమర్శ

హైదరాబాద్, జూలై 29

రాష్ట్ర ఐ. ఎన్. టి- యు. సి- అధ్యక్షులు టి- అంజయ్య ఒక పత్రికా ప్రకటనలో వేజ్ బోర్డు రికమండేషన్లపై ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం చాలా పిసినిగొట్టుతనంగా ఉన్నదని ఇట్టి నిర్ణయాన్ని తీసుకొనేందుకు ఇట్టి వేతన నిర్ణాయక బోర్డును నియమింపవలసిన అవసరమే లేకుండెనని వ్యాఖ్యానించారు.

ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంవల్ల 1956 ఏప్రిల్ మొదటి తేదీనుండి పెరిగిన వేతనాలకోసం ఐ. జి. లోకి మార్చడానికి మారుగా అదే మొత్తాలు తగ్గించకుండా ఐ. జి. లో ఇస్తే బాగుండేది అని తెలిపారు వీరు.

ప్రభుత్వం ఇట్టి పిసినిగొట్టు తనపు నిర్ణయాన్ని తీసుకొనబడులు హోలీ వేతనాల కోతకోసి ఐ. జి. లోకి మార్చడానికి మారుగా అదే మొత్తాలు తగ్గించకుండా ఐ. జి. లో ఇస్తే బాగుండేది అని తెలిపారు వీరు.

ఇండియానుండి కాశ్మీర్‌ను ఎవరూ విడదీయ జాలరని బక్షి ఉద్ఘాటన

రాజ్యాంగ సభ నిర్ణయించిన మీదట ప్లెబి సైట్ ప్రస్తావనే లేదని వివరణ

న్యూఢిల్లీ, జూలై 29

కాశ్మీర్ ప్రజలు శ్రీ నెహ్రూ అడుగు జాడలలోనే ఉన్నారని, వారిని మారుత్రోవను పెట్టడానికి పాకిస్తాన్ కాశ్మీర్‌పై సాగించిన విషప్రచారం విఫలమైనదనీ కాశ్మీర్ ప్రధాని బక్షి గులాం మహ్మద్ నేటి సాయింత్రం కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ప్రస్తుతం రాజకీయ, ఆర్థిక క్లిష్టతకు గురియైన తమదేశ పరిస్థితినుండి తమ ప్రజల దృష్టిని మరల్పడానికి పాకిస్తాన్ నాయకులు కాశ్మీర్‌పై కాకికోల చేస్తున్నారని బక్షి అన్నారు. ఈ దుష్ప్రచారం కాశ్మీరీయులపై పనిచేయక పోవడమేగాక దానికి పాకిస్తాన్ ప్రజలు కూడ లెక్కచేయని పరిస్థితి తలెత్తినది.

పాకిస్తాన్ ప్రధాని మహ్మదలీ గాని, విదేశాంగ మంత్రి హమీదుల్ హక్ గాని లండన్ లేక వాషింగ్టన్ లో కాశ్మీర్‌పై ఏమైనా చెప్పవచ్చునని, అయితే కాశ్మీర్ ఇండియాలో విలీనమైపోయిందనీ, ఈభూమిపై ఏ శక్తి ఈ రెంటిని విడదీయలేదనీ వారు గుర్తించాలనీ బక్షి అన్నారు.

కాశ్మీర్ రాజ్యాంగ ప్రతినిధి సభ ఇండియాకు అనుకూలముగా తన తీర్పు నిచ్చింది. దాని ఫలితంగా కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరిపే ప్రశ్నే ఉత్పన్నం కాదు. కాశ్మీర్ లీనీకరణ అంశాన్ని తేల్చడానికి అక్కడ ప్లెబిసైట్‌ను జరపడం రాజ్యాంగ సభను నిర్లక్ష్యం చేసినట్లు కాగలదు. ప్లెబిసైట్ ఫ్రంట్, ముస్లిం కాన్ఫరెన్సు, ప్రజాపరిషత్తు కాశ్మీర్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నవని బక్షి అన్నారు. 1953 నుండి కాశ్మీర్ సాధించిన అభివృద్ధిని వివరించి, అది ముందుకంటె యిప్పుడు ఇండియాకు ఎక్కువ సన్నిహితంగా వచ్చిన దన్నారు. కాశ్మీర్ భారతదేశములో అంతర్భాగంగానే ఉండగలదని హర్షధ్వానాలమధ్య ఆయన ప్రకటించారు.

ఇంతకుముందు ప్రధానిసెహ్రూ ప్రసంగిస్తూ, కాశ్మీర్ గత కొద్ది సంవత్సరాలలో సాధించిన అభివృద్ధిని ప్రశంసించారు.

రాష్ట్రంలో ఉన్ని పరిశ్రమ అభివృద్ధికి కృషి

ప్రభుత్వం రు. 16 వేలను కేటాయించినట్లు మంత్రి వినాయకరావు వెల్లడి

హైదరాబాద్, జూలై 29

ఉన్ని (వూలు) అమ్మకానికి గతసంవత్సరం వరంగల్, నారాయణ పేటలలో రెండుమార్కెట్లు నెలకొల్పబడినవనీ, ఈసంవత్సరం హైదరాబాద్, రాయచూరులలో మార్కెట్లు నెలకొల్పబడునని ఆర్థిక,వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ నేడు రామప్రతాప్ ధర్మశాలవద్ద హైదరాబాద్ వూలు పనివారల మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ తెలియజేశారు. దీనికై రు. 16,000 మంజూరీ చేయబడినట్లు మంత్రి వెల్లడించారు.

వూలుఉత్పత్తి పరిశ్రమరాష్ట్రంలో సుమారు 14 లక్షలమంది ప్రజలకు పనికల్పిస్తున్నది. హైదరాబాద్ రాష్ట్రంలో52 లక్షల గొర్రెలున్నవి. సుమారు 15,000ఉన్నిమగ్గాలున్నవి. ఈవిషయంలో హైదరాబాద్ రాష్ట్రం ఇండియాలో నాల్గవది. రాష్ట్రంలో సరాసరిని 60 లక్షల పౌండ్లఉన్ని ఉత్పత్తిఅవుతున్నది. దీనిలోపల రు. 60 లక్షలు ఉత్పత్తిచాలభాగం పొంబాయి, తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నది. మిగిలినది స్థానిక వినియోగానికికంబళ్ళు, శ్లాంకెట్లుగా తయారు చేయబడుతున్నది.

హైదరాబాద్ మరుమజాతి(రాష్ట్రం టరంలో మరుభార్లు, మహారాష్ట్రలో ధంగర్లు అనివ్యవహరించ బడుతారు) రాష్ట్రజనాభాలో 10 శాతి వరకు ఉంటూ ఈఉన్ని పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నది.

మంత్రి శ్రీవినాయకరావు తన ప్రసంగంలో 34 సహకారసంస్థలు కెరవబడినవనీ అందు 10,000 మంది సభ్యులున్నారనీ అన్నారు. అయితే ఈసంస్థలు సరిగా పనిచేయడంలేదని తనకు వార్తలు వచ్చినవన్నారు. ప్రభుత్వం రు. 5 న్నరలక్షల అప్పు యిచ్చి 55,000 షేర్లను కొన్నది. సబ్సిడీ యివ్వాలనికూడ ఆలోచిస్తున్నది.

హైదరాబాద్ ఉన్ని పారిశ్రామిక కేంద్రసహకార సంఘ లిమిటెడ్ షేర్లను ప్రభుత్వంకొంటుందనిమంత్రి అన్నారు.

శ్రీముల్లపుకొల్లూరు ఎం-ఎల్-సి, సమావేశానికి అధ్యక్షతవహించారు.

హైదరాబాద్ ఉన్నిపారిశ్రామిక సహకారసంఘం అనేక ఉపయుక్తమైన ప్రణాళికల్ని తయారుచేసిందిజాతీయ అఖిలభారత చేనేతబోర్డు, అఖిలభారతఖాదీ మరియుగ్రామపరిశ్రమలబోర్డు పరిశీలిస్తున్నది. కేంద్ర సంఘం ముడిఉన్ని, ఉత్పత్తిసరుకులతో తనువ్యాపారాన్ని సాగించాలని సంకల్పిస్తున్నది. ఉన్నిపరిశ్రమాభివృద్ధికి ఈసంవత్సర బడ్జెటులో రు. 8 లక్షల్ని కేటాయించినట్లు- ద్వితీయపంచవర్ష ప్రణాళికాకాలంలో మరో 10,000మగ్గాలుఉన్ని ఉత్పత్తికి వినియోగించ బడుతాయి. ఉన్నిశుద్ధికేంద్రాలు నెలకొల్పబడుతాయి.

రేపు, ఎల్లుండికూడ ఈసమావేశం జరుగుతుంది.

నేటి సమావేశంలో వాణిజ్యపరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీవియోపాక్షప్ప, రాష్ట్రచేనేత సలహాబోర్డు అధ్యక్షుడు శ్రీ వి బి-రాజు, చేనేత పనివారల కేంద్రసంఘ అధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్, హైదరాబాద్ రాష్ట్రఖాదీమరియు గ్రామపరిశ్రమల బోర్డు కార్యదర్శి శ్రీ వైద్యనాథన్ కూడ పాల్గొనగలరు. ——

మాయజ్ కాలువ ఆదాయంపై హక్కు ఒక్క ఈజిప్టుకే ఉంది

ఈజిప్టు నిర్ణయానికి రష్యా, చైనా, సిరియాల సమర్థన

మాస్కో, జూలై 29

ఈజిప్టు ప్రభుత్వం సూయజ్ కాలువను జాతీయం చేయడం ఆదేశ ప్రజల వాంఛితాలకు ప్రతిబింబమనీ, తమ దేశం స్వేచ్ఛాయుతంగా పురోగమించాలని వారు అభిలషిస్తున్నారనీ మాస్కో రేడియో నిన్నరాత్రి ప్రకటించినది.

సూయజ్ కాలువను జాతీయం చేయాలని ఈజిప్టు గైకొన్న నిర్ణయంపై తొలిసారిగా వ్యాఖ్యానిస్తున్న మాస్కో రేడియో ఈజిప్టు ప్రజల జాతీయ ఆస్తి అయిన ఆకాలువను నిర్వహించడంలో ఈజిప్టును ఏ దేశమూ నిలోధించలేదని పేర్కొన్నది.

ఈజిప్టు భూభాగంనుండి విదేశాలు యింతవరకూ లాభాల్ని పొందడాన్ని ఖండించి ఆ లాభాలలో ఈజిప్టుకే కేటాయించాలని రేడియో పేర్కొన్నది.

సిరియా సమర్థన

డమాస్కస్, జూలై 29. సిరియా ప్రధాని నజ్రి అస్సాలి నిన్న పార్లమెంటులో ప్రసంగిస్తూ సూయజ్ కాలువను జాతీయం చేయాలనే ఈజిప్టునిర్ణయాన్ని సిరియాప్రజలూ, ప్రభుత్వమూ పూర్తిగా సమర్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎట్టిప్రమాదం రాకుండా ఈజిప్టును సిరియా ఆదుకొనగలదని ఆయనఅనగానే సభలో హర్షధ్వానాలు మిన్నుముట్టినవి.

"ఇప్పుడైనా పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులు తమ వైఖరిని మార్చుకొని ఆధిక్యత, దోపిడీ మనస్తత్వాల్ని విసర్జించి, సమానత్వభావాల్ని పెంపొందించుకోవాలి" అని ఆయనన్నారు.

లండన్‌లో మంతనాలు

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సుల మధ్య

వాషింగ్టన్, జూలై 29: సూయజ్ కాలువ విషయంలో బ్రిటన్, ఫ్రాన్సు దేశాలు అవలంబించిన పంథాను అమెరికా సమర్థించగలదనీ అమెరికా నేడిక్కడ స్పష్టపరిచింది. రేపు సోమవారం లండన్‌లో జరిగే బ్రిటన్, ఫ్రాన్సు విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి కూడ అమెరికా నిర్ణయించినది. విదేశాంగ శాఖ ఉపమంత్రి మూర్ఫీ, హార్బర్టుహూవర్ తదితర విదేశాంగశాఖ ఉద్యోగులు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో సంప్రతింపులు జరిపి నేడే లండన్‌కు బయలు దేరారు. లండన్‌లో జరిగే చర్చలు అతిరహస్యంగా ఉండబడుతాయని తెలుస్తున్నది.

పినో లండన్ ప్రయాణం

ప్యారిస్, జూలై 29: సూయజ్ కాలువ కంపెనీని జాతీయం చేయడానికి ఈజిప్టునిర్ణయించిన ఫలితంగా ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని పరిశీలించడానికి రేపు లండన్‌లో జరిగే బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు ప్రతినిధుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఫ్రాంచి విదేశాంగ మంత్రి పినో నేడు లండన్‌కు బయలుదేరివెళ్ళారు. చర్చలు 18 00గంటలకు ప్రారంభమై సోమవారం పూర్తిగా కొనసాగగలవని తెలుస్తున్నది. అవసరమైతే మంగళవారం కూడ చర్చలు జరుగుతాయి. ఈ చర్చలలో ప్రధానాంశం సూయజ్ కాలువ విషయమేనని తెలుస్తున్నది. అమెరికా ఈ చర్చలలో పాల్గొనడానికి నిర్ణయించడం పట్ల ఫ్రాంచి వర్గాలు హర్షాన్ని ప్రకటించినవి.

అనుకొన్నదానికంటె 24 గంటల ముందుగనే వాషింగ్టన్‌కు వస్తున్న అమెరికావిదేశాంగ మంత్రి డల్లెస్ కూడ లండన్‌కు రావచ్చునని భావించబడుతున్నది.

ఇంతకుముందు కాలువ కంపెనీ డైరెక్టర్లబోర్డుచే రక్షించబడుతూ వచ్చిన కాలువ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి మార్గాల్ని కనుగొనడమే చర్చలలో ఫ్రాంచి ప్రభుత్వ ఆశయమని చెప్పబడుతున్నది. ఉత్తర ఆఫ్రికా పరిస్థితి, దూరప్రాచ్య సమస్యలూకూడ ఇందు చేరిఉన్నవి- మొరాకో, ట్యునీషియాలలోని యిటీవలి పరిస్థితుల్ని ఫ్రాంచి విదేశాంగ మంత్రి బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్‌లాయిడ్‌కు తెలియజేస్తారని తెలుస్తున్నది.

కడపటి వార్తలు

శ్రీరామవిగ్రహాల దహనం!

మద్రాసు, జూలై 29. పోలీసు కమీషనర్ విధించిన నిషేధాజ్ఞల్ని ధిక్కరించి ఆగస్టు 1 వ తేదీన శ్రీ రామవిగ్రహాల్ని దహనంచేయాలనే తన శాంతీర్యానం అమలుజరుగగలదని ద్రావిడ కజగంనాయకుడు శ్రీ ఇ- వి- రామస్వామి నాయికర్ నేడిక్కడ ప్రకటించాడు.

సూయజ్‌పై డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, జూలై 29. సూయజ్ కాలువ కంపెనీని జాతీయంచేయాలని ఈజిప్టు నిర్ణయించడం అంతర్జాతీయ విశ్వాసానికి విఘాతాన్నికల్గించినదని అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ నేడు అన్నారు. ఈనిర్ణయం కాలువవ్యాపారానికి భంగంకల్గిస్తే అది చాలతీవ్రమైనదేనని ఆయన అన్నారు.

చైనా సమర్థన

పెకింగ్, జూలై 29. సూయజ్ కాలువ కంపెనీని జాతీయం చేయడంలో ఈజిప్టు ప్రజలు గైకొన్న చర్యను చైనా ప్రజలు సమర్థిస్తున్నారని చైనా కమ్యూనిస్టు పత్రిక "జెన్మిన్ జిహ్" ప్రకటించినట్లు నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది. ఈ కాలువ ఈజిప్టు ప్రజల రక్తంతో నిర్మించబడిందని, అది ఆ ప్రజలకే ప్రయోజనకరం కావాలనీ ఈ పత్రిక పేర్కొన్నది. ఈ కాలువను జాతీయం చేయాలనే నిర్ణయ మహాండుంగ్ మహానభ వాతావరణానికి అనుగుణంగా ఉన్నదని, ఈజిప్టు కు వ్యతిరేకంగా సామ్రాజ్యవాదులు చేసే ప్రయత్నాలు విఫలంకాక తప్పవనీ ఆ పత్రిక వివరించినది.

కాలువ నిధి కైవశం

కైరో, జూలై 29. ఈజిప్టు అధికారులు నిన్న ఈజిప్టు బ్యాంకులలోనున్న సూయజ్ కాలువ కంపెనీ నిధులన్నిటినీ ఈజిప్టు జాతీయ బ్యాంకువద్ద సూయజ్ కాలువ మేనేజిమెంటు బోర్డుకు మార్చారు.

సాయుధ దళాలు వెంటరాగా ఈజిప్టు కాలువ కంపెనీ ప్రతినిధులు నిన్న యీమార్పును సాధించారు.

కైరో, ఇస్నాలియా బ్యాంకులలో సుమారు 90 లక్షల పౌండ్ల రొక్కం సెక్యూరిటీలు స్వీకరించబడినవి. ఈజిప్టు బ్యాంకులలోనున్న పాత సూయజ్ కాలువ కంపెనీ ఆస్తుల వివరం యిప్పుడు దర్యాప్తు జరుగుచున్నది.

పవర్ మగ్గాలు

న్యూఢిల్లీ, జూలై 29- రాష్ట్ర ప్రభుత్వాలు 35,000 వరకూ పవర్ మగ్గాలను చేనేతరంగంలో నెలకొల్పడానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది. 1956,57 లో భారతప్రభుత్వం నెలకొల్పనుంకల్పించిన వివరం పాఠకులకు విదితమే

కంపెనీ కైరోకుమార్పు

కైరో, జూలై 29. సూయజ్ కాలువ కంపెనీ కార్యాలయాల్ని ఈజిప్టు నేడు ప్యారిస్‌నుండి కైరోకు మార్చినది. పోర్టుసెడ్ ఈజిప్టుకోడ్లిరి అధికారులపాలనలో ఉంటుందనికూడ ఈజిప్టు ప్రకటించినది.

కంబోడియా ప్రభుత్వ రాజీనామా

పునోంపెన్, జూలై 29

ప్రధాని ఫోటిట్ మంత్రివర్గం నేడు రాజు సరోత్తంకు రాజీనామాను సమర్పించినట్లు కంబోడియా వార్తా సంస్థ నేడు పేర్కొన్నది.

అయితే ఈ రాజీనామాను రాజు ఆమోదించినదీ లేనిదీ తెలియరాలేదు.

సాంఘిక సంక్షేమమే ద్వితీయ ప్రణాళిక పరమ లక్ష్యం

[డాక్టర్ జె. సి. ఘోష్]

(ప్రణాళిక రచనా సమితి సభ్యుడు)

భారత దేశంలో ప్రకృతి సంపదలు పుష్కలంగా ఉన్నా, ప్రజలు దీనస్థితిలో ఉన్నారు. ఈ అసత్యాభాసను పరిష్కరించనిదే భారత రాజకీయ స్వాతంత్ర్యం సార్థకం కాజాలదు. ఎంతో జాగ్రత్తగా రచించబడిన ప్రణాళికలను అమలు జరపడం ద్వారానే, యీ సమస్య పరిష్కారం కాగలదని యుద్ధానికి పూర్వమే గుర్తించబడింది.

ఇందుకే జాతీయ ప్రభుత్వం ప్రథమ యత్నంగా మొదటి పంచవర్ష ప్రణాళికను నిర్వహించింది. పరిమితమైన లక్ష్యాలుగల యీ ప్రథమ ప్రయత్నం సఫలం కావడం ముదావహం- దేశ జాతీయాదాయం నూటికి 18 వంతులు పెరిగింది- వ్యవసాయోత్పత్తులు నూటికి 20 వంతులు హెచ్చాయి- దానితో ఆహారంపై కంట్రోళ్ళు రద్దుచేయ వీలయింది- దేశమంతటా ఆర్థికపునర్నిర్మాణ కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంతో నిర్వహించబడుతున్నాయి- ప్రతి పారిశ్రామిక కేంద్రమూ గరిష్ఠ ప్రమాణంలో ఉత్పత్తి సాగిస్తోంది- చాలా కేంద్రాలలో రెండు, మూడు షిఫ్టులలోగూడా పనిసాగుతోంది- రవాణా విస్తాట్లు వృద్ధిచేయబడ్డాయి- కొత్తగా ఉత్పత్తి చేయబడుతున్న విద్యుత్తుతో నూతనపరిశ్రమలు నెలుస్తున్నాయి- సాంకేతిక సిబ్బందికితగిన జీతాలు పైఉద్యోగాలు దొరుకుతున్నాయి-

ప్రభుత్వ యంత్రాంగం

ప్రభుత్వ యంత్రాంగం కూడా కట్టుదిట్టంచేయబడింది- మేనేజర్లూ, ఎకౌంటెంట్లూ, పారిశ్రామిక సమస్యాధికారులకూ స్థానం ఉంటే కొత్తఉద్యోగశాఖ ఏర్పాటుచేయబడుతోంది. వారికి శిక్షణసౌకర్యాలు కూడా కల్పించ బడుతున్నాయి. ప్రభుత్వ పద్ధతులలోకూడా మార్పు కానవచ్చింది. ఆలస్యంచేయకుండా త్వరత్వరగా నిర్ణయాలు తీసుకుని కార్యక్రమాలు జరిపించాలన్న నూతన దృక్పథం ప్రభుత్వోద్యోగులలో ద్యోతకమవుతోంది. జాతీయవికాస సమాజవికాస కార్యక్రమప్రాంతాలలోనూ, ఇంతేగాక అభివృద్ధికార్యక్రమాలు అమలుజరుగుతు ప్రతీప్రాంతంలోనూకూడా ప్రజలూ, ప్రభుత్వోద్యోగులూ భాగస్వాములుగా కృషిచేస్తున్నారు.

ద్వితీయప్రణాళిక

పరిస్థితులు ఇలాఉండగా ద్వితీయ పంచవర్షప్రణాళిక అమలు జరుగనున్నది. దీనిఆశయాలు గొప్పవి. నీటి వనరులుగల భూ విస్తీర్ణాన్ని నూరింట 30 వంతులు పెంచాలని ద్వితీయప్రణాళిక లక్ష్యిస్తోంది. నీటి వనరులుగల 8కోట్ల 70 లక్షలఎకరాల భూమివల్ల వర్షాధారంగల 27 కోట్ల ఎకరాలభూమివల్ల వ్యవసాయోత్పత్తులు నూటికి 25 వంతులవరకైనా హెచ్చగలవని అంచనావేయబడింది. ద్వితీయ ప్రణాళికలో వ్యవసాయం కంటే పరిశ్రమలపై ఎక్కువ శ్రద్ధ వహించబడింది. భారతదేశపు ఆర్థిక వ్యవస్థను సుపరిష్ఠం చేయడమూ, దేశాన్ని శీఘ్రంగా పారిశ్రామిక కరణం చేయడమూ యీప్రణాళిక ఉద్దేశం. భారీపరిశ్రమలలో ఉత్పత్తి నూటికి మున్నూరువంతులు పెంపొందించబడుతుంది- ఉక్కు ఉత్పత్తి నాలుగింతలూ, విద్యుదుత్పాదన రెండింతలూ చేయబడుతుంది- బొగ్గు, ఖనిజాలఉత్పత్తిని నూరింట 60 వంతులు పెంపుచేయాలనీ, పారిశ్రామికోత్పత్తిసూచికాసంఖ్యను నూటికి 58 వంతులు పెంపుచేయాలనీ యీ ప్రణాళిక ఉద్దేశిస్తోంది- ఈ కార్యక్రమాలకే ప్రణాళికలో ప్రాధాన్యమివ్వబడింది.

రవాణాసౌకర్యాలు

ప్రణాళికా కార్యక్రమాల నిర్వహణకు దేశంలోరవాణాసౌకర్యాలను పెంపొందించడం అవసరం. పారిశ్రామిక ముడిపదార్థాలూ, బొగ్గూ, ఆహారం, వస్త్రాలూ, నిత్యావాడకం వస్తువులూ యివన్నీ దేశంలోశీఘ్రంగా రవాణా చేయబడాలి. రోడ్లపైనా నీటిమార్గాల ద్వారానూ, నౌకల ద్వారానూ కాకుండా, రైళ్ళద్వారానే రవాణాఅయ్యే సరుకులు 6 కోట్ల 10 లక్షలటన్నులుహెచ్చగలవని అంచనావేయబడింది- రైల్వేలఅభివృద్ధికి కేటాయించబడిన 1150 కోట్లరు. తోడూ బొగ్గు, సిమెంటు, ఉక్కు మొదలైన భారీపరిశ్రమల కవసరమైన సరుకులనన్నింటికీ విస్తృత రవాణా సౌకర్యాలు కల్పించబడగలవని రైల్వేమంత్రి లోగడ నెల్లడించారు. అయితే ఇందుకు కార్మికులు, ఉద్యోగుల సహకారంకూడా ఎంతో అవసరం. ప్రధానమైన యీరంగం తాలూకు కార్యక్రమాలను ఏటేటా సమీక్షించి, వాస్తవిక ప్రాతిపదికపై రైల్వేపథకాలు సవరించబడుతాయి.

ప్రణాళికకు అర్థబలం

ప్రణాళికకు డబ్బుసమకూర్చే విషయంకూడా ఎంతో ముఖ్యమైనది. ప్రణాళికా కార్యక్రమాల నిర్వహణకు ఆవసరంకాగల 4800 కోట్ల రూపాయల మొత్తంలో వెయ్యి కోట్ల రూపాయలు పన్నులవల్ల రాబట్టబడుతుంది- లోటు ఆర్థిక విధానంవల్ల 1200 కోట్ల రూపాయలూ, విదేశాలనుంచి 800 కోట్ల రూపాయలూ ఆర్థికసహాయంగాలభించగలదనీ అంచనావేయబడింది- మిగిలినమొత్తాన్ని పొదుపు ఉద్యమం ద్వారా సేకరించాలి. ఉజ్జ్వలమైన భవిష్యత్తును సృష్టించుకునేందుకు ప్రజలందరూ ప్రస్తుతం పొదుపరితనాన్ని అలవరచుకోవాలి. ఎక్కువగా పొదుపుచేయడానికి వీలుగా ప్రజలు కష్టపడి పనిచేసి డబ్బుసంపాదించాలి- జాతికి శ్రేయస్కరమైన భవిష్యత్తును సృష్టించేందుకు ఈతరం వారు అహర్నిశలూ శ్రమించాలని అందుకే మనప్రధాని తరచుఅంటూ ఉంటారు.

అంటే, దానిఅర్థం ఈతరంవారికి శ్రమకుతగిన ప్రతిఫలం నుట్టదని కాదు. మనం ఆశించిన ప్రకారం ద్వితీయప్రణాళిక విజయప్రదమైనట్లయితే, జాతీయాదాయం 26 వందల కోటు పెరుగుతుంది. ఈ ఆదాయంలో నాలుగింట మూడువంతులు భాగం ఆహారంనిమిత్తమూ, ప్రజల నిత్యనాడకం వస్తూత్పత్తికి వినియోగింపబడుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. మిగిలినమొత్తం పొదుపు వివాళాలుగా ప్రణాళికాకార్యక్రమాలకు ఇవ్వబడుతుంది.

మందిబలం, ఇతరసంపద

భారతదేశానికి మందిబలమూ, ఇతరసంపదలూ పుష్కలంగా ఉన్నాయి- అయితే వీటిని సద్వినియోగం చేయవలసిఉంది- ఇందుకుపెట్టుబడి అవసరం- పొదుపుఉద్యమంద్వారా యీపెట్టుబడిని సాధించి కొత్తపారిశ్రామిక కేంద్రాలను నెలకొల్పాలి- అప్పుడు ఉద్యోగావకాశాలు కూడా విస్తృతం కాగలవు- ద్వితీయప్రణాళికలో ఉత్పత్తి కార్యక్రమాలపై 6200 కోట్ల రూపాయలు వెచ్చించ నిర్ణయించబడింది- ఈ మొత్తంలో 2400 కోట్ల రూపాయలు ప్రైవేటు రంగానికి కేటాయించబడింది. ఈ మహత్తర ప్రణాళికా నిర్వహణ ప్రజలు ధనాన్ని పొదుపుచేసి, పెట్టుబడి పెట్టవలసిఉంది-

నూతన పారిశ్రామిక విధానం

భారతప్రభుత్వ నూతన పారిశ్రామిక విధానం అన్నివర్గాల ప్రజల ఆమోదాన్ని పొందడం హర్షదాయకం. బొగ్గు, ఇనుము, ఉక్కు, ఖనిజాలు ఈరంగాలలో భారీఎత్తున ఉత్పత్తిసాగించడానికి ఆధునికవిజ్ఞానాన్ని వినియోగించవలసిఉంది. ఈ రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే బాధ్యతను పూర్తిగా ప్రభుత్వమే స్వీకరిస్తుంది మరికొన్ని రంగాలలోకూడా ప్రభుత్వసహకారం లేనిదే, ప్రైవేటువ్యాపారులు పురోగతిని సాధించలేరు- ఈయీరంగాలలో తప్ప, మిగిలిన అన్నిరంగాలలోనూ ప్రైవేటు వ్యాపారులే అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించు కోవచ్చును-

ఉద్యోగావకాశాలు

ఏదో కొద్దిమంది లాభానికిగాక సమాజశ్రేయస్సును సాధించడమే యీ కార్యక్రమాల లక్ష్యం. పారిశ్రామిక సహకార సంఘాలద్వారా విస్తారంగా నిత్యవాడకం వస్తువులు ఉత్పత్తిఅయినప్పుడూ, ఈవిధంగానిరుద్యోగితనిర్మూలించబడినప్పుడూ యీ లక్ష్యం సాధించ బడిందన్నమాట 5 లక్షల గ్రామాలలో చాలీచాలని ఆదాయంతో జీవితం గడుపుతున్న 30 కోట్ల మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం ప్రణాళికా రచయితలకు చాలా కష్టమైనపనే. మనకు పెట్టుబడి అపరిమితంగా లభించినట్లయితే, పరిశ్రమలను ఆధునిక పద్ధతులలో వికేంద్రీకరించి విరివిగాఉద్యోగసౌకర్యాలను కల్పించే వారము. కాని దురదృష్టవశాత్తు మనదేశంలో పెట్టుబడివిస్తారంగా లభించడంలేదు- చిన్నతరహా, గ్రామపరిశ్రమల అభివృద్ధికి భారతప్రభుత్వం 800 కోట్ల రూపాయలు వెచ్చించ నిర్ణయించింది రోజురోజుకూ ఉద్యోగార్థులసంఖ్య పెరుగుతోంది. ద్వితీయప్రణాళికలోని మహత్తరపథకాల నన్నింటిని జయప్రదంగా నిర్వహించినా కొత్తగా ఉద్యోగాలనుఅర్థించేవారిలో నూటికి 30 వంతుల మందికిమాత్రమే ఉపాధి కల్పించవీలవుతుంది. ఇదివరకే నిరుద్యోగులుగా ఉన్న 50 లక్షలమంది అలాగే ఉంటారు- ఉత్పత్తికేంద్రాలలో పనిచేస్తున్న వారే దేశసంపదను వృద్ధిచేస్తున్నారు. మిగిలినవారంతా సోమరులక్రిందే లెక్కకువస్తారు. అందుచేత ఉత్తమ జీవనాన్ని రూపొందించుకునేందుకు జనాభా పెరుగుదలను అరికట్టవలసిన అవసరం ఉంది- ద్వితీయప్రణాళికలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు 5 కోట్ల రూ. కేటాయించబడినవి.

సాంఘిక సంక్షేమ పథకాలు

పుట్టినదిమొదలు గిట్టేవరకూ ప్రతిపౌరునికీ ఉత్తమజీవనానికి సౌకర్యాలు కల్పించడం శ్రేయోరాజ్యం బాధ్యత. సాంఘికసేవా కార్యక్రమాలు అన్నివర్గాలవారికీ లాభం చేకూర్చునిదే, అన్నివర్గాల వారికీ సమానఅవకాశాలు కల్పించనిదే పై బాధ్యత నిర్వర్తితంకాదు. విద్య, ఆరోగ్యం, గృహనిర్మాణం. కాందిశీకుల పునరావాసకల్పన- ఈ యీ రంగాలకు ద్వితీయప్రణాళికలో 950 కోట్ల రూపాయలు కేటాయించబడింది. ప్రథమప్రణాళికలో 530కోట్ల రూపాయలుమాత్రమే కేటాయించబడింది. 6-11 పాఠశాలలలో ఏళ్ళ మధ్యవయస్కులైన బాలలలో నూరింట 60 వంతులమందికి 1961 నాటికి విద్యాసౌకర్యాలు లభిస్తాయి. ఇక సెకండరీ విద్యావిద్యాలయాలలో విద్యాప్రమాణాలను అభివృద్ధిచేసే విషయమై ప్రత్యేకశ్రద్ధ వహించబడుతుంది. ఇందుకై ద్వితీయప్రణాళికలో 108 కోట్ల రూ. కేటాయించబడింది- సాంకేతికవిద్య, శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనలు సహజసంపదల సద్వినియోగం వీటికి ద్వితీయప్రణాళికలో అత్యధికప్రాధాన్యం ఇవ్వబడింది. అభ్యుదయకారియైన ఏ కార్యక్రమాన్నీ డబ్బులేదనేనెపంతో ఆపివేయకుండా- ఇక ఆరోగ్యరంగంలో వ్యాధినిరోధక చర్యలపట్ల శ్రద్ధవహించబడుతుంది. పారిశుద్ధ్యం, నీటిసరఫరా కార్యక్రమాలకు ద్వితీయప్రణాళికలో 91 కోట్ల రూ. కేటాయించారు. మలేరియా, బోదవ్యాధి, క్షయ, కుష్ఠు మొదలైన వ్యాధులనివారణ చర్యలకు 58 కోట్ల రూపాయలు ప్రత్యేకించారు- ఈ వ్యాధి నిరోధకచర్యలు పశ్చిమబెంగాలువంటి అనారోగ్యకరమైన రాష్ట్రంలోనే మరణాలసంఖ్యను తగ్గించాయి.

స్వయంసహాయ భావంతో సాంఘికసేవా కార్యక్రమాలు నిర్వహించబడాలి- ఎంతతక్కువ ప్రభుత్వసహాయంతో ఎంతఎక్కువ ఫలితాలను మనం సాధించగలం? అని ప్రతిపౌరుడూ ప్రశ్నించుకొని యీ కార్యక్రమాల నిర్వహణలో ప్రధానపాత్ర వహించాలి- అనేక ప్రాంతాల్లో సమాజ వికాస కార్యక్రమాలుసాధించిన అభ్యుదయం మన ప్రత్యర్థులను కూడా విస్మయపరిచాయి- ఆకార్యక్రమాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడమే ఇందుకు కారణం. గ్రామీణులలో నవచైతన్యాన్ని పురికొల్పి, ఉత్సాహాన్ని పెంపొందింపచేసి నవజీవన సౌధ నిర్మాణకృషికి వారిని ఆయత్తపరచడంలో యీ కార్యక్రమాలు దిగ్విజయం సాధించాయి-

దేశంలోని ఆశేషప్రజల ఆశలనూ, ఆశయాలనూ ఆచరణలో పెట్టడమే ప్రణాళికలలక్ష్యం. దేశంలో దారిద్ర్యాన్ని సమూలంగా నిర్మూలించడం, ప్రజల జీవనప్రమాణాలను పెంపొందింపచేయడం- ఇదే ప్రణాళిక పరమార్థం. ప్రణాళికా కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించి, నవభారత నిర్మాణకృషిలో సగర్వంగా పాల్గొంటూ అభ్యుదయ పథంలో దేశాన్ని ముందుకు నడిపించుకుపోదాం.

(ఆకాశవాణి సౌజన్యంతో)

కుమ్మరిజన మహాసభలు

మట్టిపాత్రల నమూనా వుత్పత్తి కేంద్రమును స్థాపించుటకు కృషి

హైదరాబాద్, జులై 27

అఖిల హైదరాబాద్ కుమ్మరిజన సేవా సంఘం ఆధ్వర్యమున 22,23,24 తేదీలలో,ఉప్పలగ్రామము ఆసఫనగరం, మత్స్యబొల్లారం పేటలలో కుమ్మరిజన మహాసభలు జయప్రదంగా జరిగినవి.

మైమూడు సభలకు శ్రీ ఉరిటి రామయ్యగారు అధ్యక్షత వహించారు. ఉప్పల సభకు శ్రీ గూడూరు అంజయ్యగారు, ఆసఫనగరం సభకు శ్రీ కె. నారాయణరావుగారు మత్స్యబొల్లారం సభకు శ్రీ రేణి కుంటరత్నయ్యగారు సభాప్రారంభములు చేశారు.

ఉప్పల, మత్స్యబొల్లారం సభలకు, ఆ ప్రాంతాలలోని కుమ్మరసంఘ స్త్రీలు-పిల్లలుసహా కూడ హాజరుకావడం ముఖ్య విశేషం.

సభా కార్యక్రమములు పుత్సాహంగా జరుగుటకు శ్రీయతులు పెరిశర్లపెంటయ్య, గూడూరు అంజయ్య, గూడూరుశంకరయ్య, కానుల అగ్గయ్యగారలు ప్రత్యేక శ్రద్ధతీసుకొని పట్టుదలతో కృషిచేశారు.

ముమ్మూరు కాపు సంఘీయులు శ్రీ యల్లం రామకృష్ణగారు, ఉప్పల, ఆసఫనగరం సమావేశంలకు హాజరై కొన్ని అమూల్యములను సలహాలిచ్చారు. మైమూడు సభలలోనుపాల్గొన్న పెద్దలు, కుమ్మరిల సంఘాభివృద్ధికైన యీక్రింది సలహాలిస్తూ వారిఉపన్యాసాలలో ప్రబోధించారు.

"భారత దేశంలోని ప్రతి సంఘంవారు, తమ తమ సాంఘిక, ఆర్థిక, విద్య, రాజకీయ అభివృద్ధులకై పోటీపడుతూ కృషిచేస్తూ వుండగా, కుమ్మరి కులస్తులు తమకేమీ పట్టనట్లుగా నిద్రావస్థలో వుండటం చాల విచారకరమైన విషయము. మొల్ల, గురునాథుడు, బంగారు బానువార్లవంటి గొప్ప కవులు-పండితులు జన్మించి, ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించిన కుమ్మరి కులంలో యీనాడు విద్యావంతులు చెప్పుకోతగినంతగా లేకపోవడం కడుంగడు శోచనీయం.

"కుమ్మరి వృత్తిలో గూడ, చైనా, జపాను, జర్మను, అమెరికా, యింగ్లాండు దేశాలలోనికుమ్మరివారలు, దేశ, కాల పరిస్థితులకు తగినట్లుగా, నవీన పద్ధతులతో మార్పులు తెచ్చుకో లేకపోవడానికి వీరి అమాయక త్వము, అవిద్య, అసూయా భావాలే ముఖ్య కారణాలు-

"వీరిలోగల దురలవాట్లను పోగొట్టుకొని, సంఘీభావంతో అన్ని రంగాలలోను పుత్సాహంగా ముందంజ వేయాలి. ఇకనైనా, తమ బాల బాలికలనందరిని తప్పనిసరిగా విద్యావంతులనుగా తయారుచేయాలి. గృహముల శుచి, బిడ్డల క్రమ శిక్షణ, సాంఘిక శ్రేయస్సు, కుటుంబ గౌరవములన్నీ హెచ్చుగా స్త్రీలమీదనే ఆధారపడివున్నవి. వారిలో జీర్ణించుకుపోయిన అభివృద్ధినిరోధక భావాలు మూఢ విశ్వాసాలు పోగొట్టుటకు ప్రచార-ప్రబోధాలు విరివిగా చేయాలి. ఆరోగ్యం,పొదుపు, విజ్ఞానం, చురుకుదనం జాగరూకతలు స్త్రీలలో అభివృద్ధిచెందినగాడే సంఘం అన్ని విధాల జాగుపడుతుంది.

"కుమ్మరి వృత్తిగూడ కాలానుగుణ్యంగా అభివృద్ధి చెందక, తరతరాలుగా వస్తున్న పాత పద్ధతులమీద ఆధారపడి వున్నందున ఆ సంఘీయులకు యెక్కువ లాభదాయకంగా వుండుటలేదు. యీ వృత్తి పనులలో యితర దేశాల కుమ్మర్లవలె అభివృద్ధికరమైన మార్పులు తెచ్చుటకు తగిన ప్రాతిపదికలు-పద్ధతులు అమలుపర్చాలి. అందుకు అవసరమైన నూతన పరికరములు సేకరించుటకున్ను, నవీన పద్ధతులు ఆచరణలోనికి తెచ్చుటకున్ను కావలసిన ధనమును సహకార సంఘాల ద్వారా, ప్రభుత్వ గ్రాంటులు అప్పుల రూపంలో ఎక్కువగా సంపాదించాలి. కుమ్మరి వృత్తిలో తగిన మార్పులుతెచ్చి, పరిశ్రమ అభివృద్ధి, సంఘ గౌరవము, కుటుంబ ఆదాయము పెరుగునట్లు ప్రతి ఒక్కరూ పాటుపడాలి."

ప్రతి సభకు హాజరైన కుమ్మర్లందరూ సహకార సంఘంగా చేరినట్లయితే రిజిస్టరుచేయించుటకున్ను, అఖిలభారత ఖాదీ-కుటీర పరిశ్రమల బోర్డువారిని, హైదరాబాద్ లో కుమ్మరి పారిశ్రామిక సహకార సంఘం కేంద్రమును స్థాపించుటకు కోరుటకున్ను ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఇంతవరకు జరిగిన రాచెరువు కట్ట, అంబారుపేట,ముషీరాబాద్, ఉప్పల, ఆసఫనగరం, మత్స్యబొల్లారం కుమ్మర్ల మహాసభలలో ఒక్కొక్కటి రు. 10/-ల వంతున మేర్లుపేరి సహకార సంఘంగా చేరుటకు 100 మందికి పైగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

ప్రతి సభలోను శ్రీ ఉరిటి రామయ్యగారు వారు రచించిన "కనుకలిడిన జాతి ప్రబోధం" పద్యాలను కదిపి వివరించి ప్రజలను సంఘాభిమానులనుగా మేల్కొలిపి పుత్సాహపరిచారు.

శ్రీ ఉరిటి రామయ్యగారు పాల్గొన్న సభలన్నిటిలోను శ్రీయతులు కె. నారాయణరావు, కంకర్జీగారలు కూడా పాల్గొని, ఎన్నో విధాలుగా సహకరించి జయప్రదం చేశారు.

అవిశ్వాస తీర్మానం తేవాదని ఆదేశం

కరీంనగర్ డి. సి. సి. వ్యవహారంపై పి. సి. సి. ద్విదినచర్చా ఫలితం

హైదరాబాదు, జులై 28

ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ కార్యవర్గం రెండు రోజుల సమావేశానంతరం కరీంనగరం జిల్లా కాంగ్రెస్ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులపై విశ్వాస రాహిత్య తీర్మానమును తేవడానికి అనుమతించరాదని తీర్మానించింది.

కరీంనగరం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గసభ్యుడు శ్రీ చొక్కారావు శ్రీ నీతయ్య గుప్త, శ్రీ అప్పారావుగార్లు యీ నిర్ణయానికి నిరసనగా వాకౌట్ జరిపారు. గత మార్చి నెలలో 71 సభ్యులచే కరీంనగర్ డి.సి.సి. కార్యవర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానం ప్రవేశ పెట్టబడినది. ఈ విషయం ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి తెలియచేయబడింది. ప్రదేశ్ కమిటీవిశ్వాస రాహిత్య తీర్మానాన్ని వ్యతిరేకించినది. తదనంతరం అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ హైదరాబాదు రావడంచేత పైవిషయం వారి దృష్టికి తేబడింది. వారు రాజీమార్గమే అభిలషణీయమని తెలిపినారు. పి.సి.సి. కార్యవర్గం 25,26 తేదీల్లో సమావేశమై యీసమస్యను క్షుణ్ణంగా చర్చించింది. ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి రామకృష్ణారావుగారు జిల్లా కార్యనిర్వాహకవర్గం అటు రాజీనామా ఇవ్వడం అవిశ్వాస తీర్మానం యిటు ఉపసంహరించడం జరుగాలని ఒక సలహా ఇచ్చినమీదట సమావేశంముండిపెళ్ళిపోయారు.

ఈ సూచనను అవిశ్వాస తీర్మాన ప్రతిపాదక వర్గం అంగీకరించిందిగాని డి-సి-సి అధ్యక్షుడు రాజీనామాకు ఒప్పలేదు. సూచన అంత ఆమోదయోగ్యంగా లేక పోవడంచేత ఆ సమస్య చర్చించబడింది. ముఖ్యమంత్రి సూచనకు అర్థరు అనుకూలంగాను 12 మంది వ్యతిరేకంగాను ప్రసంగించి అభిప్రాయాలిచ్చారు. దానితో విశ్వాస రాహిత్య తీర్మానం అర్థరహితమని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ తీర్మానించి విశ్వాస రాహిత్య తీర్మాన ప్రతిపాదనకు అనుమతి నిరాకరించింది. దానిపై మొదట పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు వాకౌట్ జరిపారు.

బంగాళదుంపల పంటపెరుగుదల

న్యూఢిల్లీ, జూలై 29

దేశంలోవర్తమానసంవత్సరంలో 6,58,000 ఎకరాలలో బంగాళాదుంపల పంట వేయబడిందనీ 16,43,000 టన్నుల దుంపలు పండగలవని 1955-56 పనంవత్సరకాలంలో దేశ వ్యాప్తంగా నిర్వహించబడిన రెండవ అంచనా ప్రకారం తేలిందని కేంద్ర, ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ నేడు ప్రకటించింది. 1954-55 పనంవత్సరంలో కంటే 1955-56 లో యీ పంట విస్తీర్ణం నూటికి 3.9 వంతులూ అంటే 25 వేల ఎకరాలూ, ఉత్పత్తి నూటికి 6.5 వంతులూ అంటే ఒక లక్షటన్నులూ పెరిగిందని కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

నంగీతం, కళల పోషింపవలసిన బాధ్యత

ఈ కాలంలో ప్రజలదేనని ముఖ్యమంత్రి అభిభాషణ

హైదరాబాద్, జులై 29

"భారతదేశంలో ప్రజాస్వామ్యోదయం అయిన తర్వాత మనపూర్వ సంగీతాన్ని నృత్యకళనుప్రోత్సహించి పైకి తేవలసిన బాధ్యత ప్రజలపైనూడా ఉన్నది." అని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ప్రభుత్వ నృత్య సంగీత పాఠశాల విద్యార్థినీ సంఘానికి ఆంధ్ర యువతీ మండలి భవనమందు శ్రీకారంభోత్సవంచేస్తూ నుడివారు. వీరు ఇంకా ఇట్లు తెలిపారు:-

"హైదరాబాద్ నగరంలో సాంస్కృతిక కార్యక్రమాలను కళలను అభివృద్ధిపరచుటకై ఒక ప్రభుత్వ సంస్థ ఉండాలని నేను దీర్ఘకాలంగా కాంక్షిస్తూఉండేవాణ్ని- నేను విద్యామంత్రిని అయిన తర్వాత, ఇట్టిసంస్థల ఉనికి అత్యవసరమని భావించాను, ప్రభుత్వం వీటిని పోత్సహించాలని తలచాను, భారత ప్రభుత్వం గూడా ఇట్టి అభిప్రాయములతో నేమండుకు వచ్చినది. కొత్త ఢిల్లీలో ఎకాడమీ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ ఏర్పరచబడినది. 1951 లో అఖిలభారత స్థాయిలో ఒక మహాసభ జరిగినప్పుడు ఈ విషయం ఆలోచించబడినది. రాష్ట్ర విద్యామంత్రిగా నేను దీనికి హాజరయినాను-తర్వాతనే హైదరాబాద్‌లో ఈ పాఠశాల ఏర్పరచబడినది. ఇది గత మూడు సంవత్సరాలనుండి పనిచేస్తున్నది."

ముఖ్యమంత్రి ఈపాఠశాలలో దాదాపు 350 మంది విద్యను అభ్యసిస్తుండటం, ఇది దిన దినం అభివృద్ధి చెందుతుండటాన్ని ప్రశంసించారు.

శ్రీ హెడా న్యాయశాస్త్ర గమనం

న్యూఢిల్లీ, జులై 28

బాల్టునిలల అమెరికా, బిరోపా రాజ్యాల పర్యటన ముగించుకొని లోక సభ సభ్యుడు శ్రీ హెడా, సికింద్రాబాద్ కరాతిరాజధానికి చేరుకుని ఆయన వచ్చే ఆదివారం హైదరాబాద్‌కు వస్తారు.

ఖమ్మం జిల్లాలోని ఖమ్మం కొత్తగూడెం డివిజనుల డిప్యూటీ కలెక్టర్లు ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్లుగా నియమించబడినారు.

గోలకొండ సమీపంలో ఇంజనీరింగ్ స్కూలు

సాంకేతిక వ్యక్తుల అవసరాల తీర్చుటకై త్వరలో స్థాపన

హైదరాబాద్, జులై 29

ప్రదేశ్ భారత సేవక సమాజ్ కన్వీనర్ ఎమ్. నరసింగరావు నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ భారత సేవక సమాజ్‌లాంటి సంస్థ ప్రభుత్వంనుండి ఎక్కువగా ఆశించడం, ఆర్థికంగా ఆధారపడటం వాంఛనీయం కానందున ఇది నిర్వహించే జాతి నిర్మాణ కార్యకలాపాలలో ప్రజలు తోడ్పడాలని ఆర్థికంగా సహాయపడాలని కోరినారు. భారత సేవక సమాజానికై ఈ సంవత్సరం రు. 80 వేలు సేకరించవలసి ఉన్నదని, ప్రధానమైనవాని పిలుపు ననుసరించి ఇంత మొత్తాన్ని రాష్ట్ర ప్రజలు విరాళంగా ఇవ్వగలరని తాము విశ్వసిస్తున్నటులు తెలిపారు శ్రీ నరసింగరావుగారు. వీరు ఇంకా ఇలా తెలిపారు:-

"భారత సేవక సమాజం గ్రామ స్థాయి పైగూడా కమిటీలఏర్పరచదలుస్తున్నది. పదిఊళ్ళకుకలిసికొక్కొక్క కమిటీ చొప్పున ఏర్పరచబడగలదు. గ్రామీణ ప్రాంతాలలో పనిచేయుటకై పూర్తి సమయాన్ని ఇవ్వగల కార్యకర్తలు సమాజ్‌కు ఎక్కువగా అవసరమై ఉన్నారు.

హైదరాబాద్ నైరుతి భాగాన్నున సాగర్ ఎడమవైపు కాలువ పక్కన మూడు మైళ్ళ దూరంలో భారత సేవక సమాజం తీసుకొంటున్నది. ఇది మూడు సంవత్సరాలలో పూర్తి కాగలదు. 35 వందల మంది ఈ ప్రదేశంలో పని చేయగలరు. ఇప్పుడు [illegible] ప్రభుత్వం అయ్యే వ్యయంలో 25 శాతము అడ్వాన్సుగా చెల్లించడానికి సమాజం నుండి ఎట్టి డిపాజిట్టును కోరకుండా ఉండటానికి అంగీకరించినది. సాంకేతిక వ్యక్తుల కొరతను తీర్చుటకై సమాజ్ హైదరాబాద్‌లో ఒక ఇంజనీరింగ్ స్కూలును స్థాపిస్తున్నది. ఇందు నబ్ ఓవర్ సీయర్ల శిక్షణ గరుపబడగలదు కోర్సు ఆరు నెలలది ఉంటుంది. 50 మంది నబ్ ఓవర్ సీయర్ల తయారుచేసే ఉద్దేశం ఉన్నది. ఈస్కూలుకు ప్రిన్సిపాల్‌గా ఒక రిటైర్డు ఇంజనీర్ ఎట్టి ప్రతిఫలాన్ని కోరకుండా పనిచేయుటకు అంగీకరించారు. ఈ స్కూలు గోలకొండ సమీపంలోఏర్పరచబడుతుంది. ఈ పాఠశాలకయ్యే వ్యయం ప్రభుత్వమే భరింపగలదు.

మద్రాసులో చక్కెర, సిమెంటు మిల్లుల మెషినరీ తయారు చేయు కర్మాగారమునకు ఫస్టుక్లాసు ఆర్క్ వెల్డర్సు, ఫిట్టర్సు, టర్నర్సు కావలసి యున్నారు. వేతనము నేర్పు ననుసరించి రూ. 125/—ల వరకు ఇవ్వబడును. దరఖాస్తులు పూర్తి వివరములతో బాక్సు నెం. 1248. కేరాఫ్ గోలకొండ పత్రిక, హైదరాబాద్‌కు పంపుకొనవలెను.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేమ, ఆప్యాయతలు, ఆనందము, సంగీతము, నృత్యములలో కూడిన స్త్రీజాతి ఖ్యాతిని తెలుపు చిత్రము.

జ్యూపిటర్ వారి

"ఉమాసుందరి"

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, శ్రీరంజని, నాగయ్య, రేలంగి, కన్నాంబ, సురభి బాలసరస్వతి.

సాగర్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్

అజంతా టాకీసులో నేడు 4 ఆటలు: ఉ॥ 10-30, 2 30. 6-0. 9-30 గం॥

మరియు వౌదరి వరంగల్. & సిటీ రాయ్ చూర్.

ఫ్రియా విడుదల.

Trupix

సెంట్రల్ రైల్వే టెండరు నోటీసు

బాసర్ అండ్ కైసా టోటా ఏజన్సీల మధ్య పార్సెళ్ళు గుడ్సు రవాణ చేయుటకు టెండర్లు

బాసర్ స్టేషన్ మరియు కైసా టోటా ఏజన్సీలమధ్య 1956 సంవత్సరం సెప్టెంబరు 1 వ తేదీ నుండి 3 సంవత్సరముల వరకు గుడ్సు, పార్సెళ్ళు రవాణ చేయుటకు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, సెంట్రల్ రైల్వే విక్టోరియా టర్మినస్ బొంబాయి వారికి 10-8-1956 తేదీ సా॥ 3-0 గంటలవరకు సీల్డు టెండర్లు అందచేయవలెను.

టెండర్లు పెట్టవలసిన నియమములు నియామకములు గల నిర్ణీత ఫారములు అగ్రిమెంటు ఫారములు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ విక్టోరియా టర్మినస్ బొంబాయి వారి కార్యాలయము నుండిగాని లేక డివిజనల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు వారి కార్యాలయము నుండిగాని సెట్టు 1 కి రు. 2-0-0 (ఈ పైకము వాపసుఇవ్వబడదు) చెల్లించిన 6-8-1956 తేదివరకుపొందగలరు.

టెండరులు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ వారికార్యాలయములో 16-8-1956 తేది సా॥ 3-0 గంటలకు తెరువబడును. టెండర్లు పెట్టినవారుగాని లేక వారి ప్రతినిధులు గాని ఇష్టమున్నయెడల హాజరు కావచ్చును.

పక్షవాతములకు
అమ్మా జతేంద్ర
లాలిసిస్ స్పెషలిస్టు
నెల్లూరు.
బజారు రోడ్డు ★ 3, బర్మా రోడ్డు
తెనాలి మదనపల్లి-10.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కి॥హెర్జ్)

మంగళవారం, జులై 31

—:0:—

ఉ॥ 6-10 సుప్రభాత్ (భ), 7-00 వా. వా., 7-15 కార్యక్రమ వివరణ, టి. చిన్న సుబ్బయ్య: నాదస్వరం ఎంతవేడుకొందు- సరస్వతీ మనోహరి (ఆది) త్యాగరాజ నరకిజ నాథ- నాగగాంధారి (రూపకం) దీక్షితర్ జగదోద్ధారణ- కాపి (ఆది) పురందరదాస్ 7- 45 కన్నడమున వా, 8- 00 ఆం.వా, 8 15 హిం.వా, 8-30 ఖయాల్ 8-45 తుమ్రీ, నాద్రా 9-00 ప్రసార సమాప్తి-

మ॥ 12-30 మిలేజాలే గానీ(భ), 12-50 మ. వా., 1-00 రాగమాలిక (భ), 1-10 పరిణయాంజలి (భ), 1- 50 వా. వా., 2- 00 ప్రసార సమాప్తి.

3. 45 పాఠశాలల కార్యక్రమము హిందీ (ఉర్దూ) 4- 10 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 తుమ్రీ దాదా 5- 40 స్థానిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీతపాఠం 6-00 మరాటీలో కార్యక్రమము 6-30 గ్రామ సీమ రాజోవు, మానమునకు వ్యవసాయదారులకు సూచనలు శ్రీ. కుమార స్వామి: గీతావళి వార్తలు, అభిప్రాయములు బజారుధరలు వాతావరణము 7-00 వా- వా, 7- 15 గ్రామ సీమ ఆరోగ్యవిషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు శ్రీ. కుమార స్వామి: గీతావళి 7- 30 నడుస్తున్న చరిత్ర వార్తానమీక్ష (హిందీ) 7- 45 ఆప్ కాపత్రిమిలా శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7- 50 తుమ్రీ, దాదా 8-00 ఖయాల్ 8-30 ఎన్. నవనీతం రాజులు: వీణ, గాత్రం 8- 55 నేటి పార్లమెంటు విశేషాలు (ఇంగ్లీషులో) 9-00 ఆం. వా, 9-15 ఉ. వా, 9- 30 మంజిల్ నాటిక (ఉర్దూ) రచన: గులామ్ జీలనీ 10-00 ఖయాల్ 10-30 ప్రసార సమాప్తి.

గోలకొండ గ్రంథాలయం

మాధురీ మహిమ:

సారస్వత వ్యాసాలు. రచన: పిల్లల మర్రి వేంకట హనుమంతరావు. శారదా పీఠప్రచురణ. 127 పుటలు, వెల రెండు రూపాయలు.

ఇందు నవ్యకుసుమకోశము (పంచపటి, కుంతి, దక్షారామము, ఆత్మార్పణము); నాటక మధుకోశము (కాంచనమాల, మాలవికాగ్నిమిత్రము, విక్రమోర్వశీయము, ప్రియదర్శిక); ప్రాచీన మధుకోశము (ఉత్తరగోగ్రహణము, రాధామానవము, కన్నప్ప కథ) అను మూడు భాగములున్నాయి.

కీ. శే. సూరవ పెద్ది బుచ్చి సుందరరావు శాస్త్రి విరచితమైన 'పంచపటి', ఖండ కావ్యంపై గల సమీక్షలో దనము హర్షిరంగా ఉంది. శ్రీ గొట్టుముక్కల రామకృష్ణ శాస్త్రిగారి 'కుంతి' కావ్యమీద కుంతి పాత్రపోషణలో గల వైచిత్ర్యము వైశిష్ట్యాలను వ్యాసకర్త విపులంగా చర్చించారు. భారత కుంతికి, శాస్త్రిగారి కుంతికి మధ్యగల తేడాను నిష్పాక్షికమైన నహృదయత్వంతో ఈ వ్యాసం వివరించగలదు. శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారి 'దక్షారామం' కృతిపై రచయిత సమీక్షలో దనం గౌరవ పురస్సరంగా కనిపిస్తున్నది. శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారి 'ఆత్మార్పణ' కావ్యం (భారత శాంతి పర్వగత, లుబ్ధకపోతోపాఖ్యానం)లోని సొబగులతో పాటు రచయిత వైశిష్ట్యాన్ని కూడా వ్యాసకర్త పరిచయంచేశారు.

రెండవ విభాగంలోని వేలూరి చంద్రశేఖర శాస్త్రి, కాళిదాసు, శ్రీ హర్షుల నాటకాలమీద వ్యాసాలు పూర్వావరాలను వివరిస్తూ వ్రాయబడిన ఆయా నాటకాల కథా సంగ్రహాలు మాత్రమే.

మూడవ విభాగంలోని తిక్కన ఉత్తర గోగ్రహణాన్ని, చింతలపూడి ఎల్లనార్యుని రాధామాధవాన్ని, ధూర్జటి కాళహస్తీశ్వరమాహాత్మ్యంలోని కన్నప్ప కథను వ్యాసకర్త రసనుసరించి సోదాహరణంగా ఉదాహరించారు.

స్థాలీపులాక న్యాయంగా ఆయా కవుల రచనలపై యథావసరంగా వ్యాసకర్త వ్రాసిన యీ సమీక్షలో చనల గ్రంథానికి పెట్టిన మూల్యాన్ని కొంత అధికమే, సాహితీ విద్యార్థులకు ఆయా రచనల పరిచయులబ్ధికి యీ గ్రంథం ఉపయుక్తంకాగలదు.

వలయువారుర చయితకీరళారదా పీఠం, పట్టాభిపురం, గుంటూరు 2 చిరునామాకు వ్రాయగలరు.

సాలెగూడు, హోటల్లో శవం, భార్యదర్శి:

మూడు డిటెక్టివ్ నవలలు. రచన: కీ. శే. శారద. వెల ముప్పావులా, మంచి ప్రచురణయే.

రంగూన్‌నుండి పారిపోయి ఒక నౌకలో భారతదేశం రాదలిచిన వారంతా ప్రయాణం చేస్తున్న నౌక తుఫానులో మునిగిపోతుంది- అయిదుగురు-ఒక అమ్మాయి, ఓడ అధికారి ఒకరు, అమ్మాయితండ్రి, ఇరువురు (అరవ) తండ్రి కొడుకులు-ఒకటిన్న నౌకలో 13 దినాలు నానాయాతనా పడి ఒక ఆదివాసుల దీవి చేరుతారు- ఇందులో అరవాయన సముద్రమధ్యంలోనే చనిపోతాడు. అమ్మాయి తండ్రి దీవిలో చనిపోతాడు- మిగిలిన ముగ్గురూ (అమ్మాయి. అధికారి భార్యాభర్తలవుతారు) చివర కొక విమానం ఆ దీవి కిరాగా అందులో స్వదేశం చేరుతుంటారు.

సహజ వర్ణనలు, సంఘటనలతో నింపి వినుపు రాకుండా యీనవలను రచయిత వ్రాశారు. గొప్ప ప్రతిభ గోచరించక పోయినా ఉత్తమ శాపనా పటిమ లోపించలేదు- నటరాజన్ అన్న పేరుగల ఈ కీ-శే- శారద అరవజాతిలో పుట్టినప్పటికీ తెలుగును తనదిగా చేసుకొని అసంఖ్యాక రచనలు చేయగలగడం ఒక విశేషం- దారిద్ర్యబాధాదష్టుడై తెలుగు తెలుగకుండానే జ్యోతిని ఆర్పుకున్న 'శారద' ఆత్మశాంతికైనా ఈ రచనలను ఆంధ్రులు ప్రోత్సహించవలసి ఉంటుంది-

విమానం కథ:

'రైట్ బ్రదర్స్' అను పేరుతో స్వేంటిక్ రైనాల్డ్సు వ్రాసిన అమెరికన్ గ్రంథానికి 'శైలేంద్ర' అనువాదం. దేశి కవితా కుండలి ప్రచురణ. 176 పుటలు. వెల రూ॥ పాయిన్నర.

సూనన్ రైట్ అనగా తల్లుల్లాడికాదు. పిల్లల్లోని విశేషశక్తిని ప్రోత్సహించడం ఆమెకు తెలుసు. అందుకనే ఆమె కుమార్తెలు విల్బర్, ఆర్విల్‌లు విమానమనే నూతన సౌకర్యాన్ని యీప్రపంచానికి ప్రసాదించగలిగారు. దిన్నప్పటినుంచి ఆ ఇద్దరు సోదరులూ పరిశోధనోత్కంఠ కలిగిన వారు. స్లెడ్జిబండి, సైకిలుబండి, గాలిపటాలు, గాలిబుట్టలు, సైకిళ్ళు, ప్రింటింగ్ ప్రెస్, గ్లయిడర్, ఎగిరే మిషన్ మున్నగునవి తయారుచేస్తూ మెట్టుమెట్టుగా ఎక్కి వీరు విమానాన్ని విజయవంతంగా తయారు చేసిన అద్భుత, గాఢ రసోదితమైన అనువాదంతో యీపుస్తకంలో ఒప్పారింది. భాష చాలవరకైమై బాల సారస్వతంలో యిదొక మంచి పుస్తకంగా నిలకడ చేకూర్చుకొనగలదిగా ఉంది. ఎక్కడికక్కడ ఆకర్షకమైన బొమ్మలు కూడా పుస్తకం అంతటా ఉన్నాయి- ఈ పుస్తకాన్ని అభివృద్ధికాంక్ష గలవారందరూ చదువడం స్ఫూర్తిదాయకం.

ఈపై అయిదు పుస్తకాలూ వలయువారు దేశి కవితాకుండలి, విజయవాడ చిరునామాకు వ్రాయాలి.

హిందువుల కర్తవ్యం:

నంతరాం బి.ఏ. రచనకు ఎస్. విశ్వనాథం అనువాదం. జాతి భేద నిర్మూలకకుండలి, ఎడ్లపల్లి (వయా) తెనాలి, గుంటూరు జిల్లావారి ప్రచురణ. వెల లేదు.

ప్రచురణ కర్తల సంబంధపేరువల్లనే పుస్తకంలోని అంశాన్ని ఊహించవచ్చు. హిందూ ముస్లిం భేదాలుగా, క్రైస్తవమతం పెంపుదలగాని ముఖ్యమునా హిందూ మతస్థుల్లోని కరడుగాగిన తత్వంవల్లనే సుస్థిరమౌతున్నాయని రచయిత కొంత బాధపడి ఆ బాధలో దుడుకైన భాషనే ఉపయోగించి వ్రాశారు. అంతర్జాతివివాహాలే జాతిభేద నిర్మూలనానికి మార్గమని యిందులో సూచింపబడింది.

పాఠశాలా భవన ప్రారంభోత్సవం

నెల్లుట్ల, జులై 29

19-7-56వ తేది నెల్లుట్ల గ్రామ ప్రాథమిక పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవము వరంగల్ జిల్లాకలెక్టరు శ్రీ అనిల్ జే ఐ.ఎ.ఎస్. గారిచే జరుపబడినది. ఈ సందర్భములో జరిగిన సభకు జనగాం తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్. యెతిరాజారావుగారు అధ్యక్షత వహించిరి. ఉదయం 9 గంటలవరకు కలెక్టరుగారు నెల్లుట్ల గ్రామానికి రాగానే వారికి గ్రామప్రముఖుల వైపు నుండి ఘనస్వాగత మివ్వబడినది. శ్రీ గోకా రాములింగము ఎం.ఎల్.ఎ. గారు జండావందనము జరిపినతర్వాత సభా కార్యక్రమము ఆరంభమైనది. భవన నిర్మాణ శిలాఫలక మావిష్కరించినతర్వాత భవన నిర్మాణములో సహకార మొసంగిన జిల్లా కలెక్టరు అనిల్ జే, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు యస్. యెతిరాజారావు, ఎం. ఎల్. ఎ గోకా రాములింగం, తా॥ కాం॥ ఉపాధ్యక్షులు శ్రీ రాగినర్సింలు, జిల్లా బోర్డు కార్యదర్శి, లోకల్ యింజినీయర్, జనగాం తాలూకా తహశీలుదారు, వరంగల్ జిల్లా స్కూళ్ళయిన్‌స్పెక్టర్ గారలను పుష్పమాలాలంకృతులను చేశారు. పంచవర్ష ప్రణాళిక మరియు కాంగ్రెసు ప్రభుత్వము చేస్తున్న గ్రామాభివృద్ధి ప్రణాళికలను వివరించుచు శ్రీ కలెక్టర్ గారు యస్. యతిరాజారావుగారు, వరంగల్ జిల్లా స్కూళ్ల యిన్‌స్పెక్టర్ గారు, రాగి నర్సింలుగారు, నెల్లుట్ల కేశవరావు గారు ఉపన్యసించారు.

పంచదార ఉత్పత్తి

న్యూఢిల్లీ, జులై 29

ప్రస్తుతపు మహసూలులో జులై 15 వ తేదీవరకూ, దేశవాళీ పంచదార 18.53 లక్షలటన్నులు ఉత్పత్తి కాగా, 11.78 లక్షల టన్నులు రవాణా అయింది; కిందటేడు ఇదే రోజులలో 15 89 లక్షల టన్నులు ఉత్పత్తి కాగా, 7.78 లక్షలటన్నులు రవాణా అయింది. కిందటి సంవత్సరం జులై 15 కు స్టాక్ట్ రీలలో 8 48 లక్షల టన్నులవరకు నిలవ ఉండగా యీ ఏడు జులై 15 వ తేదీన 10 82 లక్షల టన్నులవరకు నిలవ ఉంది.

పాశ్చాత్య సేనలో గూర్ఖాలు

తావులేదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, జులై 27

గూర్ఖాలను పాశ్చాత్య దేశీయుల సైన్యంలో చేర్చుకోవడం సముచితమైన విషయం కాదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సందర్భంలో ప్రకటించారు. నేపాల్ ప్రభుత్వంతో గూర్ఖాల విషయంలో సంప్రదించి గూర్ఖాలను పాశ్చాత్యప్రభుత్వాలకు పంపించకుండా కట్టుబిట్టం చేయాల్సి ఉందని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు ఈనాడు ఇండియాలో బ్రిటిష్ సామ్రాజ్యంకొరకు గూర్ఖాలను సైన్యములో భర్తీ చేయడమన్న సమస్య లేదు. కాని ఇప్పటికీ గూర్ఖాలను బ్రిటిష్ ప్రభుత్వం రెండు కేంద్రముల నుండి భర్తీ చేసుకొనుచున్నది. అందొకటి లహాగా రెండవ కాలాపాల్ పట్టణంలో ఉంది మనప్రభుత్వం ఈ విషయంలో స్వతంత్రించి వ్యవహరించేను పరిస్థితిలో లేదు. అలాగే వ్యవహరించేను కనుదంపలవ నేపాల్ ప్రభుత్వంతో గల మన సంబంధాలలో భంగంకలిగే సూచనలున్నవి. కాబట్టి నేపాల్‌తో మొదలు సంప్రదించినాక ఏదో ఒక మార్గానికి రావడమే మన ప్రభుత్వ అభిలషణమని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

తెలుసుకోండి

న్యూఢిల్లీ, జులై 28

1- షెడ్యూల్డు తరగతులసంక్షేమం నిమిత్తం ద్వితీయ పంచవర్షిక కింద 20.28 కోట్లు కేటాయించబడినవి.

2. ఇండియాలో టిబెట్టుకు కోట్లు చేయడంకోసం యింతవరకు 71.26 లక్షలు వెచ్చించబడింది.

3- మనదేశంలో 1955 లో బరువులు తూచే యంత్రాలు 9,26,000 రూపాయల ఖరీదుచేసేవి ఉత్పత్తి చేయబడినాయి.

4- భారతదేశంలో రేయాకు వాడకం 1952-53 లో 17 కోట్ల 50 లక్షల పౌనుల నుండి 1954-55 లో 18 కోట్ల 30 లక్షల పౌన్లకు పెరిగింది

5- యువకులలో క్రమశిక్షణను పౌరత్వ లక్షణాలను పెంపొందించడానికి రూపొందించిన జాతీయ క్రమశిక్షణ పథకంక్రింద 1955-56 లో ఇండియా ప్రభుత్వం 4,32,000 రూపాయలు వెచ్చించింది.

కల్లుగీత పారిశ్రామికుల సహకార సంఘాలు

హయిద్రాబాదు, జులై 28

జులై 10 వ తేదీన కల్లుగీత పారిశ్రామికుల తరఫున రాయబారవర్గ మొకటి అబ్కారీమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారి వద్దకు వెళ్ళినది. గీత పారిశ్రామిక సహకార సంఘాలకు గతసంవత్సరము అడ్డాను నూజికి 25 వంతులు తగ్గింది ఇవ్వాలని ప్రతినిధివర్గంకోరింది. కంట్రాక్టును తగ్గించడానికి సాధ్యంకాదు కాని సహకార సంఘాలకు కంట్రాక్టును యివ్వడానికి అవకాశం కల్పిస్తామని తెలియజేశారు.

మంత్రిగారి సౌజన్యదృష్ట్యా నల్లగొండ, ఖమ్మం జిల్లాలలోని గీతపారిశ్రామికులు సహకారసంఘాలనువిర్పరచుకొనుచున్నారు. ఈసంవత్సరం కనీసం తాలూకాకు ఒకటి రెండు గ్రామాల సహకార సంఘాలు స్థాపించబడుతవి.

సహకార సంఘాలస్థాపన నియమాల వివరాలను గూర్చి తెలుసుకోడానికి శ్రీ బి- ధర్మభిక్షంగారు మరికొందరు గీతపారిశ్రామికులయుక్తంగా మెహిదీ నవాజ్ జంగ్ బహద్దుర్ గారితో కూడా కలిసి మాట్లాడారు.

సహకార సంఘాల గ్రామాలు:- సంస్థాన్ నారాయణపురం తా॥ నల్లగొండ, తంగెడిపల్లి తా॥ రామన్నపేట, గుండ్రాంపల్లి తా॥ రామన్నపేట.

పంచ పాండవులలో ధర్మరాజులేమి

పలిపెల, జులై 29

నల్లగొండ తాలూకాకు చెందిన పలిపెల అను గ్రామములో కాయిని పెద్దయ్య అను పేరుగల ఒక చేనేత నాయకుడు నేడు ఉదయము ఆరు గంటలకు కీర్తి శేషులైనారు. వారు ఈ ప్రాంతీయులకు ఎంతో సేవచేసినవారు.

విల్లి విల్‌సన్ చెప్పుచున్నది
ఇదే ముఖ్యమైన విషయము!
సక్రమమైన వ్రాతను అనుకూలించే పాళీయే కలమునకు ముఖ్యాంగము. వ్రాయునప్పుడు కాగితమును చిరపక ఖర ఖర శబ్దమును చేయక, కాగితముపై మృదువుగా అల్లాడునట్టి కొనతో నుండిన పాళీ ముఖ్యావసరము.
"అందుచే నీవు కలమును కొన్నప్పుడు నమ్మదగినదైన పాళీ కలిగియుండిన కలమునే యెంచుము.
...అదే విల్‌సన్!
WILSON REGD
లభించే వివరములు.
డ్రాఫర్ ఫిల్లర్
పెర్ఫ్ ఫిల్లర్
వేకోఫీల్ మరియు
ఎయిరోఫిల్
విల్‌సన్ రిజిస్టర్డు
ధరలు. రు.3 అ.12 మొదలు రు.15 వరకు.
భారత దేశానికి సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
కిరాన్ అండ్ కం. పాయివేట్ లి.
73-75 ఎస్పీ ఛాల్ జవేరీ బజారు సమీపము
బొంబాయి-2
విల్‌సన్ సిరాను విల్‌సన్ కలముతో వాడుడు.
డ్రాంచీలు:
కలకత్తా,
మదరాసు.

ధరలు హెచ్చింపబడినవి.
ఆలిండియా ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ (కాలరీ వివాదముల) అవార్డు అమలుజరుపుటవలనున్నూ ముడివస్తువుల ధరలు ఇటీవల పెరుగుటవలనున్నూ, "ఏ" గ్రేడ్ కోల్ సైట్ యొక్క అమ్మకపుధర తప్పనిసరిగా పెంచవలసివచ్చినది. 1956 సం॥ ఆగస్టు 1 వ తేది నుండి అమలులోకి వచ్చు సూచనధరలు ఈ క్రిందివిధముగా ఉండును.

1. అరటన్ను, అంతకు ఎక్కువకొను డిపో దారులకు, ఎక్కువగా ఉపయోగించువారలకు.	టన్ను రు. 111/- లు జారీ స్థలములో డెలివరి.
2. బిల్లరగా కొనుగోలుదారు లందరికి డిపోలవద్ద-	రు. 6-4-0 Cwt. చొ॥ (లేక) రు. 3 2-0 1/2 Cwt. కలసంచి 1 కి. (లేక) రు. 1-0-0 కు 17 1/2 పౌను.

ఇకముందుకూడ మా పోషకులు తమ అభిమానము చూపి, పొగలేని కోల్ సైట్ పురోభివృద్ధికి, జాతీయ సేవకు సహాయపడగలరని భావించుచున్నాము.
డైరెక్టర్
రీజినల్ రీసర్చ్ లేబొరేటరీ
SABA) హైదరాబాద్-(వ)

"మీ డీసెలు ఇంజను ఎందువల్ల చెడిపోవడమే లేదు?"
"ఎందుకనగా....."

.....నా డీసెలు ఇంజనులో హానికరమైన మష్టులు చేరనీయక చూచుకొంటాను. మష్టులు చేరితే శక్తి తగ్గి పోవడమేగాక వృథాగా ఇంజను అరిగి పోతుంది. షెల్ రొటెల్లా లాంటి మేలు రకం నూనెను మీరు వాడితే పిస్టన్లు, సిలిండర్లు, వ్యాల్వులు మున్నగువాటి మీద చేరే మష్టుల వల్ల మీ ఇంజను ముఖ్యభాగాలకు ఎలాటి కీడును కలుగదు.
షెల్ రొటెల్లానూనె శ్రేష్టమైన మోటారు నూనెల నుండి తయారు చేయబడినది. డీసెలు ఇంజనులను శుభ్రంగావుంచి, మరోసారి నూనె మార్చే వరకు హానికరమైన మష్టులు చేరనీయక తేల్చి వుంచే గుణముగల పదార్థములు ఈ నూనెలో చేర్చబడియున్నవి.
మీ ఇంజనుకు తగిన ప్రత్యేకరకం షెల్ రొటెల్లా నూనె ప్రతి షెల్, బి.ఓ.సి. హైస్పీడ్ డీసెల్ ఆయిల్ ఫిల్లింగు స్టేషనులోనూ గలదు. ఇక ముందు రొటెల్లా నూనెనే వాడండి... తక్కువ ఖర్చుతో మీ డీసెలునుండి ఎక్కువ లాభం పొందండి.
రొటెల్లా వల్ల మీకు కలిగే లాభాలు :—
1. మీ ఇంజనున్ను అతిశుభ్రంగా వుంచుతుంది
2. హానికరమైన మష్టులను, "స్లడ్జి" ని తగ్గిస్తుంది.
3. అరుగుదలన్నూ, లోహభాగాలు చెడిపోవడమున్నూ కాకుండ కాపాడుతుంది.
4. సాఫీ నడకను, ఇంజను జీవితమును పెంచుతుంది.
5. తరుచుగా విడిభాగాలు మార్చడం, ఓవర్హాల్ చేయడం తగ్గిస్తుంది.
6. తక్కువ నూనె వాడకం ... అందు మూలంగా పరిరక్షణ ఖర్చులు తగ్గిస్తుంది.
డీసెల్ ఇంజనులకు తగినది షెల్ రొటెల్లా నూనె


ప్రతి అడుగు
ఆరోగ్యం ఆనందంవైపు

బాల్యదశలోనే ఆరోగ్యం మరియు అభివృద్ధి పునాదులు వేయబడుతుంది. మీ పిల్లల్ని ఋతువులందు సంభవించు రోగముల బారి నుంచి ఆహారం లేమి నుంచి తప్పించు కొనండి.
"నానెహాల్" మీ పిల్లలు అవయవాలను బలపరచు ఒక 'టానిక్' వాటినిపుష్టి గలిగించు హామి నిచ్చును. దీనిలో ప్రకృతి సిద్ధమైన పిల్లల మెదడుమరియు శరీరానికి అవసరమైన అన్ని అంశములు కలవు.
పిల్లల ఆరోగ్యం కాపాడును
నానెహాల్
హామదర్ద్
అహ్మద్ అండ్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ హామదర్ద్ దవాఖాన లిమిటెడ్ ట్రూప బజార్ హైదరాబాదు.

6 వ సంయుక్త వారం

మనోహరమైన సాహసకృత్యములుగల చిత్రము.

నగీనా ఫిలిమ్స్ వారి

“ చార్‌మినార్ ”

తారలు; జబీన్, నసీర్‌ఖాన్, అండ్ భగవాన్.

స్టేట్ తాజ్‌మహల్

హైద్రాబాద్. మల్లేపల్లి.

ప్యారమౌంట్ సికింద్రాబాద్.

నేడు 4 ఆటలు; ఉ॥ 10-30, 3-30, 6-30, 9-30 ౫॥

ప్యారమౌంట్ టాకీస్‌లో మాత్రమే.

(మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.)

నేటి రాత్రి నేటి రాత్రి

ఎ. వి. ఎమ్. వారి

‘వాగులచవితి’

[తెలుగు]

తా॥ యస్. జానకి, జమున, నాగేంద్రరావు. నరోజ.

చిత్రా టాకీస్ సికింద్రాబాద్.

నేడు 4 ఆటలు: ఉ॥ 10-30, 2-45, 6-0, 9-30 ౫॥

12 వ (స్టోలా) వారం

ఏ. వి. యమ్. వారి

“ భాయి-భాయి ”

ప్రభాత్ హైద్రాబాదు.

లక్ష్మి వరంగల్. క్రిష్ణ నాందేడ్.

Trupix. కర్నాటక ఫిలిమ్స్ రిలీజ్.

చెప్రాసి ఉద్యోగుల నిరసనదినం

భువనగిరి, జూలై 29

ప్రభుత్వ చెప్రాసి ఉద్యోగుల యూనియన్ పిలుపునమనరించి ఈనెల 25 వ తేదీన నిరసనదినం ఇక్కడ జరుపబడినది.

వేతనాలు ఎక్కువ చేయాలని అధికారులు చెప్రాసీలకు మంచి సౌకర్యాలు కలుగజేయాలని అందుకై తమ సంఘబలిత శక్తిని ప్రదర్శించడానికి ఈచర్య తీసుకొనబడింది. చెప్రాసిలు “నల్ల జాడ్జీలు” ధరించి తమతమ కార్యాలయాలకు వెళ్లి పనిచేసినారు.

ఆయిల్ ఇంజన్లను ధ్వంసం చేసిన గుండాల ముఠా

రామన్నపేట, జూలై 29

పెదకాపర్తి గ్రామం అరెగూడెం లో శ్రీగంట్లపాపిరెడ్డి రెండు ఆయిల్ ఇంజన్లను (కూపర్, డ్యూస్) జూలై 21 తేదీన గుండాలముఠా పగులగొట్టిన అనంతరం ఆముఠాలో గల ముగ్గురు వ్యక్తులు అరెస్టు కావింపబడినారు-

ఇంజన్లను పగులగొట్టిన ముఠాలో వీరుముఖ్యులు: 1- ముప్పు మల్లారెడ్డి, (చిట్యాల) 2- ముప్పు రాంరెడ్డి (చిట్యాల) 3- అర్థం రాంరెడ్డి ఫీల్డు మన్ అరెస్టయినారు- ఇతరులు పరారీలో ఉన్నారు- పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ (చిట్యాల్) ఈ కేసులో దర్యాప్తు చేయుచున్నారు- ఇంజన్ల యజమానికి సుమారు రు॥ 8 000 నష్టం సంభవించినదని మా కందిన వార్తలవల్ల తెలసినది-

కల్లు గీత పారిశ్రామికుల మహాసభ

హైద్రాబాదు, జూలై 29

సెప్టెంబరు రెండవ వారములో ఖమ్మంలో అఖిలాంధ్ర కల్లుగీత పారిశ్రామికుల మహాసభ జరుపాలని 13-7-56 తేదీన ఖమ్మంలో జరిగిన కల్లుగీత పారిశ్రామిక కార్యకర్తల సమావేశంలో నిర్ణయింపబడింది.

మహాసభ ఏర్పాట్లను సాగించుటకు ఆహ్వాన సంఘాన్నొకదానిని కూడ ఎన్నుకొనబడింది. ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా శ్రీ అనంత లింగయ్య, కార్యకర్తలుగా బయ్యా నాగరత్నం గారలు ఎన్నికైనారు.

మహాసభకు ఆంధ్ర-తెలంగాణాల నుండి దాదాపు (1000) మంది ప్రతినిధులు పాల్గొంటారు- ప్రతినిధులకు ఉచిత భోజన, వసతి ఏర్పాట్లు చేయబడును.

మహాసభలో ముఖ్యంగా ఉభయ రాష్ట్రాల కల్లు గీత పారిశ్రామికుల సంఘాల సంలీనము, నూతన ఆంధ్ర ప్రదేశ్ కల్లు గీత పారిశ్రామికుల సంఘ కమిటీ ఎన్నిక, ఉభయ రాష్ట్రాల నిరుద్యోగ సమస్యలపై చర్చలు, ఆంధ్ర రాష్ట్రములోని నీరా, బెల్లం పరిశ్రమలపై చర్చ, మరియు తెలంగాణలో ప్రవేశ పెట్టబోవుచున్న మద్యనిషేధముపై తీవ్రముగా చర్చలు జరిపి తీర్మానాలు చేయబడును.

హరిజన రాజకీయాలు- అవకాశవాదులు

హైదరాబాదు, జూలై 29

శ్రీ నెమలకంటి జగన్నాథం గారిలా వ్రాస్తున్నారు:

హైదరాబాదు కాంగ్రెసు చరిత్రలో కొంతమంది హరిజన నాయకులు, కార్యకర్తల సేవ ఇమిడి యున్నదంటే అతిశయోక్తి కాదు- బాపూజీ చూపిన సూత్రాలలో హరిజనులను అభివృద్ధిలోకి తేగల సాధనము వారికి సాంఘిక, రాజకీయ చైతన్యము కలుగజేయుట ముఖ్యము కావున హరిజనోద్ధరణకు కృషిచేయు దీక్షలో హైదరాబాదు కాంగ్రెసు నాయకులెన్నడూ వెనదీయలేదు. నేటివరకు హయిద్రాబాదు కాంగ్రెసు ఇద్దరు నాయకుల ఆదరళ కృషితో ముందుకు సాగినది. ఒకటి శ్రీ స్వామీజీది, రెండవది శ్రీ రంగారెడ్డిగారిది. స్వామీజీ రాజకీయాలనుండి నిష్క్రమించిన అనంతరము శ్రీ రంగారెడ్డిగారి స్థితప్రజ్ఞత వలన నేడు కాంగ్రెసు తన కార్యదీక్షను సాధిస్తూనే ఉంది- నేడు తెలంగాణాలోకమ్యూనిస్టుల ప్రాబల్యము తగ్గి తెలంగాణా యువజన, హరిజన, వెనుకబడిన వర్గాలలో కాంగ్రెసుపై భక్తికుదిరి, సాంఘిక సంస్థలుగా పిలువబడే యెన్నో సంస్థలు కాంగ్రెసుకు అనుబంధ సంస్థలుగా రూపొంది పని చేయుటే దీనికి కారణము.

ప్రస్తుతము హరిజనుల సాంఘిక రాజకీయ హక్కులనుపరిరక్షించే సంస్థయైన హయిద్రాబాదు దళిత జాతీయ సంఘం యొక్క కృషి విజ్ఞులెరుగనిదిగాదు. అన్నిరాష్ట్రాలవలె హైదరాబాదులో దళితజాతీయ సంఘము నెలకొల్పబడి కాంగ్రెసు సంస్థను వెనవేసుకొని దాదాపు ఎనిమిది సంవత్సరాలనుండి హయిద్రాబాదులో పని చేయుచున్నది- దళిత సంఘం సిద్ధాంతాలు కాంగ్రెసులో కూడి నవేగాని దానికి వ్యతిరేకములెన్నిటికో కావు. ఇట్టి అకలుషితమయిన సంస్థకు ప్రమాదవశాత్తు కొందరుఅవకాశవాదులు దొరబడి తీవ్ర స్వరూపానికి మరిబూయ ప్రయత్నించుచున్నారు- ఒకప్పుడీ మహాసభ్యులు షెడ్యూల్డు కాస్టుల ఫెడరేషన్‌ను బాహాటంగా నడిపించి కాంగ్రెసును నోరార దూషిస్తూ కాంగ్రెసుకు ప్రబల శత్రువర్గంగా పని చేసిరి. అఖిల భారత కాంగ్రెసు వ్యతిరేకియగు అంబేద్కరు గారికి మానసపుత్రులయిన వీరు గతయెన్నికలలో కమ్యూనిస్టులతో చేరిపోయి కాంగ్రెసును ఎదుర్కొన్నారు. వలు చోట్ల కాంగ్రెసు వ్యతిరేక శక్తుల నన్నింటిని సమీకరించుకొని అమాయకులయిన హరిజన వర్గమును రెచ్చగొట్టి తెలంగాణాలో కాంగ్రెసును ఓడించుటలో కొంతవరకు సఫలత పొందినారు- వీరు గడిచినకాలం లోకమ్యూనిస్టులతోగలసి ప్రచారాలు జేయునప్పుడు కాంగ్రెసును నెహ్రూ నాయకత్వమును అనరాని వినరాని విధంగా దూషించి కమ్యూనిస్టులకంటే ఘోరంగా ప్రచారాలు సాగించినారు- ఈ విషయం కాంగ్రెసు నాయకులకు తెలుపబడినదిగాదు. ఇప్పుడు కాంగ్రెసులో కొందరు నాయకులు యీ వంచకుల విపరీతాలను బొత్తిగామరచిపోయి కాంగ్రెసుకు ఆదినుండి తమ జీవితాలను అంకితంజేసిన స్వచ్ఛంద హరిజన సేవకులను విస్మరించి, వీరికి కాంగ్రెసు తరపున సీట్లను ప్రతిపాదించనున్నారను విషయం తెలిసి చాలా విచారం మరియు దుఃఖము గలుగుచున్నది. నరే యీ విషయమంటుంచి వీరి ఊసరవెల్లి లక్షణాలను వీరి పదవీ పిపాసను కాంగ్రెసునాయకులదృష్టికి తేవలసిన బాధ్యత ప్రజలపైనున్నది- వీరు కమ్యూనిస్టుల శరణుజొచ్చి కొన్ని సీట్లనాక్రమించుకొని, గతంలో వీరొక విన్న పత్రిపక్షమును హైద్రాబాదు ప్రభుత్వంతో శాసనసభలో నెలకొల్పినారు- రానురాను తమలో నొకరికి రాజ్యసభ సీటును సంక్రమింపచేయుటకు హైద్రాబాదు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానము ప్రవేశ పెట్టబడినపుడు అదను జూచుకొని కమ్యూనిస్టులకు, ప్రతిపక్షులకు పట్టేవర్ధనాలు దిద్ది అటుపైపునుండి క్రాస్ జేసి కాంగ్రెసు పక్షంలోకివచ్చి ఓటునిచ్చిరి. మరొక ఆశ్చర్య జనకమైన విషయమేమంటే వీరు కాంగ్రెసు పక్షమునకు ఓటివ్వనందువలన హైద్రాబాదులో కాంగ్రెసు ప్రభుత్వమే రూపు మాసిపోయాడిదట.

హరిజన రాజకీయాలు- అవకాశవాదులు

హైదరాబాదు, జూలై 29

శ్రీ నెమలకంటి జగన్నాథం గారిలా వ్రాస్తున్నారు:

హైదరాబాదు కాంగ్రెసు చరిత్రలో కొంతమంది హరిజన నాయకులు, కార్యకర్తల సేవ ఇమిడి యున్నదంటే అతిశయోక్తి కాదు- బాపూజీ చూపిన సూత్రాలలో హరిజనులను అభివృద్ధిలోకి తేగల సాధనము వారికి సాంఘిక, రాజకీయ చైతన్యము కలుగజేయుట ముఖ్యము కావున హరిజనోద్ధరణకు కృషిచేయు దీక్షలో హైదరాబాదు కాంగ్రెసు నాయకులెన్నడూ వెనదీయలేదు. నేటివరకు హయిద్రాబాదు కాంగ్రెసు ఇద్దరు నాయకుల అవిరళ కృషితో ముందుకు సాగినది. ఒకటి శ్రీ స్వామీజీది, రెండవది శ్రీ రంగారెడ్డిగారిది. స్వామీజీ రాజకీయాలనుండి నిష్క్రమించిన అనంతరము శ్రీ రంగారెడ్డిగారి స్థితప్రజ్ఞత వలన నేడు కాంగ్రెసు తన కార్యదీక్షను సాధిస్తూనే ఉంది- నేడు తెలంగాణాలోకమ్యూనిస్టుల ప్రాబల్యము తగ్గి తెలంగాణా యువజన, హరిజన, వెనుకబడిన వర్గాలలో కాంగ్రెసుపై భక్తికుదిరి, సాంఘిక సంస్థలుగా పిలువబడే యెన్నో సంస్థలు కాంగ్రెసుకు అనుబంధ సంస్థలుగా రూపొంది పని చేయుటే దీనికి కారణము.

ప్రస్తుతము హరిజనుల సాంఘిక రాజకీయ హక్కులనుపరిరక్షించే సంస్థయైన హయిద్రాబాదు దళిత జాతీయ సంఘం యొక్క కృషి విజ్ఞులెరుగనిదిగాదు. అన్నిరాష్ట్రాలవలె హైదరాబాదులో దళితజాతీయ సంఘము నెలకొల్పబడి కాంగ్రెసు సంస్థను వెనవేసుకొని దాదాపు ఎనిమిది సంవత్సరాలనుండి హయిద్రాబాదులో పని చేయుచున్నది- దళిత సంఘం సిద్ధాంతాలు కాంగ్రెసులో కూడి నవేగాని దానికి వ్యతిరేకములెన్నిటికో కావు. ఇట్టి అకలుషితమయిన సంస్థకు ప్రమాదవశాత్తు కొందరుఅవకాశవాదులు దొరబడి తీవ్ర స్వరూపానికి మరిబూయ ప్రయత్నించుచున్నారు- ఒకప్పుడీ మహాసభ్యులు షెడ్యూల్డు కాస్టుల ఫెడరేషన్‌ను బాహాటంగా నడిపించి కాంగ్రెసును నోరార దూషిస్తూ కాంగ్రెసుకు ప్రబల శత్రువర్గంగా పని చేసిరి. అఖిల భారత కాంగ్రెసు వ్యతిరేకియగు అంబేద్కరు గారికి మానసపుత్రులయిన వీరు గతయెన్నికలలో కమ్యూనిస్టులతో చేరిపోయి కాంగ్రెసును ఎదుర్కొన్నారు. వలు చోట్ల కాంగ్రెసు వ్యతిరేక శక్తుల నన్నింటిని సమీకరించుకొని అమాయకులయిన హరిజన వర్గమును రెచ్చగొట్టి తెలంగాణాలో కాంగ్రెసును ఓడించుటలో కొంతవరకు సఫలత పొందినారు- వీరు గడిచినకాలం లోకమ్యూనిస్టులతోగలసి ప్రచారాలు జేయునప్పుడు కాంగ్రెసును నెహ్రూ నాయకత్వమును అనరాని వినరాని విధంగా దూషించి కమ్యూనిస్టులకంటే ఘోరంగా ప్రచారాలు సాగించినారు- ఈ విషయం కాంగ్రెసు నాయకులకు తెలుపబడినదిగాదు. ఇప్పుడు కాంగ్రెసులో కొందరు నాయకులు యీ వంచకుల విపరీతాలను బొత్తిగామరచిపోయి కాంగ్రెసుకు ఆదినుండి తమ జీవితాలను అంకితంజేసిన స్వచ్ఛంద హరిజన సేవకులను విస్మరించి, వీరికి కాంగ్రెసు తరపున సీట్లను ప్రతిపాదించనున్నారను విషయం తెలిసి చాలా విచారం మరియు దుఃఖము గలుగుచున్నది. నరే యీ విషయమంటుంచి వీరి ఊసరవెల్లి లక్షణాలను వీరి పదవీ పిపాసను కాంగ్రెసునాయకులదృష్టికి తేవలసిన బాధ్యత ప్రజలపైనున్నది- వీరు కమ్యూనిస్టుల శరణుజొచ్చి కొన్ని సీట్లనాక్రమించుకొని, గతంలో వీరొక విన్న పత్రిపక్షమును హైద్రాబాదు ప్రభుత్వంతో శాసనసభలో నెలకొల్పినారు- రానురాను తమలో నొకరికి రాజ్యసభ సీటును సంక్రమింపచేయుటకు హైద్రాబాదు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానము ప్రవేశ పెట్టబడినపుడు అదను జూచుకొని కమ్యూనిస్టులకు, ప్రతిపక్షులకు పట్టేవర్ధనాలు దిద్ది అటుపైపునుండి క్రాస్ జేసి కాంగ్రెసు పక్షంలోకివచ్చి ఓటునిచ్చిరి. మరొక ఆశ్చర్య జనకమైన విషయమేమంటే వీరు కాంగ్రెసు పక్షమునకు ఓటివ్వనందువలన హైద్రాబాదులో కాంగ్రెసు ప్రభుత్వమే రూపు మాసిపోయాడిదట.

రెండవ ప్రణాళికా కాలంలో ఉత్పత్తులు

హైద్రాబాద్ రాష్ట్రంలో బాగా పెరుగగలవని

డాక్టర్ ఆర్. వి. రావు

హైద్రాబాదు, జూలై 29

యంత్రపరికరాలు, బంగారు, బొగ్గు, సిమెంటు, చక్కెర, కాగితము ఉత్పత్తి రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో హైద్రాబాద్ రాష్ట్రమందు హెచ్చుగలదని వాణిజ్య పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్-వి. రావుగారు గత రాత్రిచేసిన రేడియో ప్రసంగంలో పేర్కొన్నారు.

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలమందు ఒక సహకార నూలు మిల్లు హైద్రాబాద్‌లో ఏర్పరచబడగలదు- చేనేత పరిశ్రమను ఈ రాష్ట్రంలో పటిష్ఠంగా ఉన్నది- తొంబది శాతము చేనేత కార్మికులు సహకార ప్రాతిపదికపై సంఘటితమై ఉన్నారు. అని వీరు తెలిపారు-

చేతివనులగూర్చి వీరు కాశ్మీర్ తర్వాత హైద్రాబాద్ ఈ పరిశ్రమగూర్చి దేశ విఖ్యాతిగాంచినదని హిమ్రూ, బిద్రీ నగిషీ వస్తువులు పంచ దృష్టినాకర్షించినవని అన్నారు రావుగారు.

హైద్రాబాద్ మేయర్

వివిధనియోజకవర్గాల పర్యటన

హైద్రాబాదు, జూలై 29

హైద్రాబాద్ మేయర్ బి కిషన్‌లాల్ ఆయా నియోజకవర్గాల కార్పొరేటర్ల వెంటబెట్టుకొని జూలై 30 వ తేదీ ఉదయం 8 గంటలనుండి గన్‌పౌడ్రీ, ఖైరతాబాద్‌ల పర్యటిస్తారు- 31వతేదీన వీరు దారుష్షఫా గోలకొండ నియోజకవర్గాల పర్యటిందగలరు- ఈ ప్రాంతాల పారిశుధ్యకార్యాలనూర్చి మేయర్‌కు తగినంత వివరములు తెలుపుకొనవచ్చును.

భువనగిరిలో ‘తిలక్ జయంతి’

భువనగిరి, జూలై 29

భువనగిరి హైస్కూలు విద్యార్థులు బాలగంగాధర తిలక్ జయంతి సందర్భంలో జాతీయగీతాల పాడుతూ 23వ తేదీ ఉదయం ప్రభాతఫేరీని తీశారు.

నర్సంపేటలో

23-7-56 వ తేదీన నర్సంపేట (వరంగల్ జిల్లా) పోతనాంధ్ర గ్రంథాలయపు నిర్వాహకవర్గపు ఆధ్వర్యాన బాలగంగాధర తిలక్ శతజయంత్యుత్సవం జరుపబడింది- సమావేశానికి స్థానిక ఉన్నత పాఠశాల సహాయ ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు- శ్రీ మంత్రిప్రగడ వెంకటేశ్వరరావుగారు తిలక్ జీవిత చరిత్రనుసవిస్తరంగా పులీకరించారు తర్వాత, శ్రీయతిరాజులు, శ్రీనివాసాచారి, శ్రీరామకృష్ణారావుగార్లు తిలక్ ప్రత్యేకతను, వారి దేశభక్తిని ప్రశంసిస్తూ మాట్లాడారు.

అటువంటి క్లిష్టపరిస్థితులలో కాంగ్రెసు ప్రభుత్వాన్ని కాపాడిన ఆర్త త్రాణ పరాయణులట యీ మహనీయులు! ఈ యోగ్యతనే పురస్కరించుకొని కాంగ్రెసు పేరుపెట్టుకొని వీరు ఒక పెద్దమనిషి సహకారంతో దళితజాతీయ సంఘములో ప్రవేశించి కీలక స్థానములు నాక్రమించుకొన్నారు- కాంగ్రెసు సేవకులలో మేటి అగ్రగణ్యులమని నోటికొలది చెప్పుకొంటూ తిరుగుచు అంతఃపురంలో దూరకుండక బహిరంగపున మాలసంఘమని, మరొక వైపున షెడ్యూల్డు కాస్టు ఫెడరేషన్ అని నానావిధములైన, రంగురంగుల సంస్థల జుట్టించి ప్రజలలో లేనిపోని అపోహలు జనింపజేయుచు కాంగ్రెస్ టిక్కట్లు పేటాడుటకు ప్రయత్నిస్తున్నారు- ఈ నటనాచాతుర్య దురంధరులు రేపు రాజోపు యెన్నికలలో శుద్ధగాంధేయులుగా నవతరింపనున్నారు- కాబట్టి పూజ్యులైన శ్రీరంగారెడ్డిగారు, మరియు రామకృష్ణారావుగారు, శ్రీ చెన్నారెడ్డి, జె-వి- నర్సింగరావు గార్లు యిట్టి వంచకా పరిణులను గుర్తించి కాంగ్రెసు సంక్షేమకాములై వీరు చేసు పరిచి దళితజాతి సంఘములు కాంగ్రెసు పరిశుద్ధమొనరింతురని విశ్వసిస్తున్నాను.

ఫొటోగ్రాఫిక్ యంత్రసామగ్రి

ఉత్పత్తి అభివృద్ధికి కృషి

న్యూఢిల్లీ, జూలై 29

ఇండియాలో వివిధ రకాల ఫొటోగ్రాఫిక్ యంత్రసామగ్రి ఉత్పత్తిని అభివృద్ధి చేయడంలో ప్రముఖ వ్యాపారులనేకమంది వాణిజ్య పారిశ్రామిక శాఖతో సహకరించడానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

వాణిజ్య పారిశ్రామిక శాఖ శాలూను చిన్నరకం పరిశ్రమల విభాగంలో తోడ్పాటుతో, ముఖ్యంగా చిన్నరకం పరిశ్రమల రంగంలో ఉత్పత్తి అభివృద్ధి చేయబడుతుందని తెలుస్తున్నది- దేశంలో ఇప్పటికే చిన్న ఎత్తున యీ పరికరాలను ఉత్పత్తి చేసే చిన్న తరహా యంత్రాగారాలు కొన్ని ఉన్నాయి- చిన్నరకం పరిశ్రమలద్వారా ఉత్పత్తి చేయడానికి వీలులేని యంత్రసామగ్రిని పెద్ద రకం ఫ్యాక్టరీలలో ఉత్పత్తి చేస్తారు- ఎన్లార్జర్లు, డెవలపింగ్, ప్రింటింగ సామగ్రి, కెమెరా పెట్టెలు మొదలైన సామగ్రి ఉత్పత్తి చేయబడుతుంది- జాతీయ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషను వారు ముడి ఫిల్ము తయారు చేయడానికి ఒక పథకం రూపొందిస్తున్నారు- ఈనందర్భంలో జూర్పు జర్మనీ నిపుణుల బృందం ఒకటి తొలి పరిశీలన జరిపింది; సమగ్రమైన పథకం వారు త్వరలోనే తయారు చేయగలరని తెలుస్తున్నది-

---

సాయుధ సైనిక దళాలలో ఉద్యోగావకాశాలు

హైద్రాబాద్, జూలై 28

భారత సాయుధ సైనికదళాలలో సాంకేతిక మరియు సాంకేతర ఉద్యోగాలు సంపాదించుటకు మెట్రిక్యులేట్లకు, నాన్‌మెట్రిక్యులేట్లకు అవకాశాలున్నాయి.

సైన్యంలో చేరుటకు 14,15 సంవత్సరాలమధ్య వయస్సుగల బాలురు నావికాదళంలో చేరుటకు 15న్నర, 16న్నర సం॥మధ్యవయస్సుగల బాలురు దరఖాస్తులుపెట్టుకోవచ్చును- అయితే సైన్యంలో చేరదలచుకొన్న బాలురు 7వ తరగతి, నావికాదళంలో చేరదలచుకొన్నవారు 8 వ తరగతి పరీక్షలు పాసునయి వుండవలెను- వారు దరఖాస్తులలోపాటు తమ తలిదండ్రుల అనుమతి పత్రము, పుట్టినతేదీ, విద్యాయోగ్యతల పత్రములనుకూడా దాఖలు చేయవలెను- వివాహితులు అయిన బాలురు పై అవకాశాలు పొందుటకు అర్హులుకాదు.

పై షరతులు పూర్తిచేయు అభ్యర్థులు హైద్రాబాదు, సికింద్రాబాదులలో ఉన్నట్లయితే స్వయంగాను, ఇతరచోట్ల నివసిస్తున్నట్లయితే టపాద్వారాను సికింద్రాబాదు, 219 క్లబ్బు రోడ్డులో ప్రాంచిరిక్రూటింగ్ ఆఫీసుకు దరఖాస్తులు పెట్టుకోవచ్చును.

.....

చేనేత పరిశ్రమ అభివృద్ధి

ఇక చేనేత కార్మికుల చేతులలో ఉన్నదని

శ్రీ విరూపాక్షప్ప

హైదరాబాదు, జూలై 29

చేనేతపరిశ్రమ దృఢ పాదాలపై నిలదొక్కుకొని స్థాపించబడినది. ఇంకా దీనిని అభివృద్ధి పరచి ఉత్పత్తులలో నాణ్యతను హెచ్చించి మార్కెట్‌లో బాగా పాదుకొని పోయేలా చేసుకొనవలసిన బాధ్యత చేనేత కార్మికులది అని మహబూబ్ నగరంలో నారాయణపేట చేనేత సహకార సంఘ వస్త్ర విక్రయశాలకు ప్రారంభోత్సవము చేస్తూ వాణిజ్య పరిశ్రమల ఉపముఖ్యమంత్రి శ్రీ విరూపాక్షప్ప అన్నారు.

ఈ ఉపముఖ్యమంత్రి మహబూబ్‌నగర్ గ్రామము పరిశ్రమల డెవలప్ మెంటు ట్రస్టునుగూడా చూచారు. తెలిపుగ సహకార సొసైటీలన్ని ఎంపోరియంకు గూడా వీరు ప్రారంభోత్సవము చేశారు-

మన ఆర్థిక జీవితంలో భారీ మరియు గ్రామ పరిశ్రమలు అధిక ప్రాధాన్యాన్ని వహించి ఉన్నవని గానుక పరిశ్రమ గూడా మరియు పరిశ్రమలలో ఒకటని రాష్ట్రప్రభుత్వం దానికి కనువిధంగా సహాయపడగలదని వివరించారు.

ఆ తర్వాత వీరు ఒక కమ్మరి కేంద్రాన్ని గూడా ప్రారంభించారు. ఈ సందర్భంలో హైదరాబాదు రాష్ట్ర పరిశ్రమల సహాయక చట్టాన్ని ప్రస్తావించి దీని క్రింద కళాకారులకు రు. రెండ్రుండి 3 వేల వరకు అప్పులు ఇంపగలదనీ గత ఆర్థిక సంవత్సరంలో ఈచట్టంక్రింద కళాకారులకు రు- 3 కోట్ల అప్పులు ఇవ్వబడినవని అన్నారు.

లేఖావళి

సిద్దిపేట కళాశాల

అయ్యా!

సిద్దిపేటలో ఈ సంవత్సరం కాలేజీ స్థాపన జరిగిన సంగతి లోకవిదితమే. ఈనాడు తెలంగాణ విద్యాభివృద్ధికి కాలేజీల సంస్థాపన ఎంతో అవశ్యమైయున్నది. అందుకు దాతలు ఉదార భావంతో విరాళాల ద్వారా సహకరించాల్సి ఉంది— అంతేగాని దాతలు కాదలచుకొనలేనివారిని లేదా ఆర్థికంగా దాతలు కాగల సత్తాలోపించినవారిని పీడించి వారిపై అధికారుల ఒత్తిడి ద్వారా విరాళాల రూపంగా డబ్బులాగడమన్నది సహించరాని విషయమని అందరు అంగీకరించిన అంశమే!

గత మాసం పదిరోజులనుండి సిద్దిపేటలో మెదక్ డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ రాజేశ్వర్‌రావు కమ్యూనిస్టు ఎం.ఎల్.ఏ. శ్రీ గురువారెడ్డితో కర్ణనీయమగు సంబంధాలను కలిగించుకొని స్థానికఉద్యోగులను పేష్కార్ శ్రీ చంద్రప్ప, జమాబందీసేగావార్ శ్రీ రాధాకృష్ణన్ ప్రభృతులను గ్రామాలను పర్యటిస్తూ దౌర్జన్యకాండకంగా మరిపడును గ్రామంలో గ్రామ ముఖ్యులారామయ్య, చీకోటి మల్లయ్య గారలనుండి విరాళం ఇవ్వకపోతుట వల్ల ఎడ్లు, ఆవులేగలు, బండ్లను వేలం చేయింది రు. 430 వసూలు చేసుకొన్నారు. కాలేజీ సంస్థాపన విషయములో శ్రీ రాజేశ్వరరావు ప్రభృతులు ఒక పద్ధతి ననుసరించి కార్యక్రమవిధానమును అవలంబించడం లేదు. తమకు ఇష్టంవచ్చినట్లు, వారికనుకూలంగా ఉన్నచోట మీటింగులు చేయించి కాలేజీ కమిటీనుకూడ రూపొందించకుండ అవకతవక పద్ధతులను అవలంబించడం రాజేశ్వరరావుగారి వ్యక్తిత్వానికి ఎంతమాత్రం శోభాస్పదంకాదు.

చందాలు బ్రోకు కాలేదని ఒకవైపు అంటూనే మరొకవైపు కాలేజీ పేర అనవసరంగా డబ్బు వ్యయపరచడం గమనార్హమైయున్నది.

యూనివర్సిటీ కమీషన్ పట్టిన సందర్భములో విశాలాంధ్ర హైదరాబాదులనుండి అల్పాహారాది పానీయాదులందు గానిందడం కూడ సహించరాని దోషమే! కావున కాలేజీ నిర్మాణాదికోసం చాలీయాలకు సమయం కట్టిన పెద్దలు పైన వివరించబడిన విషయాలకు ఇకముందైనా తావు కల్గించకుండా పరిశుద్ధవాతావరణంలో కార్యనిర్వహణ చేయగలిస్తారని మేము ఆశిస్తున్నాము-

ఇట్లు

హైద్రాబాదు | కె. వి.

29 7 56 | నారాయణ్ రెడ్డి

ఎం-ఎల్-ఏ-

.....

4 వ సంయుక్త వారము

న్యూ ఓరియంటల్ పిక్చర్స్ సమర్పించు

అరబ్-క-సౌదాగర్

తా॥ శశికల, ప్రదీప్‌కుమార్

సంగీతము:- హన్సా

ఆర్నోక్

హైద్రాబాద్.

మనోహర్ టాకీస్‌లో నేడు 3 ఆటలు

(Trupix) హన్సా

18 వ సంయుక్త వారం.

సికింద్రాబాదు రాజేశ్వర్ టాకీస్ యందు

నేడు 4 ఆటలు:

★

లక్ష్మీప్రొడక్షన్స్ వారి

ఇలవేలుపు

★

ఒకే పర్యాయము:

రాజేశ్వర్ రహత్ & కమల్

సికింద్రాబాద్. హైద్రాబాద్.

రాజేశ్వర్ సికింద్రాబాద్ లో

ప్రత్యేక ఆటల సమయములు.

30-7-56 4 ఆటలు. ఉదయపు ఆట 10-0 ౫॥ మ్యాటిని సా॥ 1-45 గం॥ మొదటి ఆట 5-45 గం॥ రెండవ ఆట 9-45 గం॥

Cima (హాస్టా రిలీజ్.)

6 వ సంయుక్త వారము.

పి. యస్. అరోరా వారి

“ హలాకు ”

తారలు:- మీనాకుమారి, అజిత్, వీరా, హెలెన్, సుందర్, షమ్మి, రాజ్ మెహర. ప్రాణ్ (హలాకు)

రాయల్ క్రిష్ణ

హైద్రాబాద్. హైద్రాబాద్.

మినర్వా సికింద్రాబాద్.

మినర్వాలో ఆటల సమయములు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

ప్యారడైజ్ సికింద్రాబాదులో

54 వ రోజును జయించుకు పోవుచున్నది.

రాజ్యం పిక్చర్స్ వారి

హంపంద్రు

తా॥ లక్ష్మీరాజ్యం, రంగారావు, రేలంగి, సూరిబాబు, సూర్యకాంతం, కుచలకుమారి.

దర్శకత్వం: జంపన. నిర్మాతలు: శ్రీమతి రాజ్యం. [తెలుగు]

ప్యారడైజ్ సికింద్రాబాద్. మార్కండేయ వరంగల్.

నేడు 4 ఆటలు: ఉ॥ 10-30, 2-30, 6-30 మరియు 9-30 ౫॥

అడ్వాన్సుగా మీ సీట్లను రిజర్వు చేసుకొనుడు. రేట్లు: స్పెషల్ 2-4-0, స్టాల్స్ 1-8-0, రిజర్వుడు 1-2-0, మొదటి తరగతి 0-14-0, రెండవ తరగతి 0-9-0.

స్త్రీలకు: మొదటి తరగతి 1-2-0, రెండవ తరగతి 0-9-0. | అలిండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

Edited printed Published by N. Narotham Redd M.A at the Golkonda Publicaion Ltd Hyderabad